# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శనివారం | 20-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:331 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మెస్సీ ఈవెంట్ ఎఫెక్ట్..

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కోల్‌కతా సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఓ వ్యక్తిపై గురువారం ఆయన ఫిర్యాదు చేశాడు. అర్జెంటినా ఫుట్‌బాల్ ఫ్యాన్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్ సాహా అనే వ్యక్తి తనపై నిరాధారమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని గంగూలీ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.



## ప్రజావాణి సమస్యల పరిష్కారం కోసం
# ప్రత్యేక సాఫ్ట్‌వేర్
### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- బేగంపేట ప్రజాభవన్‌లో రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవం
- ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న మల్లు భట్టి విక్రమార్క
- ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ

**హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బేగంపేటలోని ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజావాణి ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లలో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడించారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. న్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## బంగ్లాదేశ్‌లో
# మరోసారి హింస
### - అదుపు తప్పుతున్న పరిస్థితులు...
### తమ పౌరులకు అలర్ట్ జారీ చేసిన అమెరికా



**డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాడికల్ సంస్థ ఇంక్విలాబ్ మంచ్ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతితో దేశవ్యాప్తంగా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రిటన్ తమ దేశ పౌరులకు కీలక హెచ్చరికలు జారీ చేశాయి. అప్రమత్తంగా ఉండాలని, పెద్ద సభలు, ప్రదర్శనలకు దూరంగా ఉండాలని సూచించాయి.తీవ్ర గాయాలతో సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హాదీ, ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి శుక్రవారం కన్నుమూశాడు.

## ఆస్ట్రేలియాలో కాల్పులతో హైదరాబాద్‌కు
# సంబంధం లేదు

- బోండీ బీచ్‌లో కాల్పులు జరిగిన సాజిద్ అక్రమ్
- సాజిద్ అక్రమ్ హైదరాబాదీయే కానీ ఉగ్ర ఘటనతో నగరానికి సంబంధం లేదన్న శివధర్ రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్‌లో కాల్పులకు పాల్పడిన సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడే అయినప్పటికీ, ఆ ఉగ్ర ఘటనతో హైదరాబాద్‌కు సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆస్ట్రేలియాలో యూదులపై కాల్పులు జరిపిన వారిలో సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్ మూలాలు ఉన్నట్లు బయటపడింది.పాతబస్తీకి చెందిన అతడు 1998లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆస్ట్రేలియా వెళ్లి, అక్కడే యూరోపియన్ మూలాలున్న వెనెరా గ్రాసో అనే మహిళను వివాహం చేసుకొని స్థిరపడ్డాడు.



## బలపడిన
# రూపాయి

- భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు
- 447 పాయింట్లు పెరిగి 84,929 వద్ద స్థిరపడిన సెన్సెక్స్
- 151 పాయింట్ల లాభంతో 25,966 వద్ద ముగిసిన నిఫ్టీ

**న్యూఢిల్లీ,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం సెషన్‌ను భారీ లాభాలతో ముగించాయి. హెవీవెయిట్ షేర్లలో స్థిరమైన కొనుగోళ్లు జరగడం, రూపాయి విలువ పుంజుకోవడం వంటి అంశాలు సూచీల పెరుగుదలకు దోహదపడ్డాయి. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ సానుకూలంగా ఉండటంతో రోజంతా మార్కెట్లలో జోరు కనిపించింది.



## 'చిప్ టు షిప్'
# విజన్‌తో ఏపీ

- దుగరాజపట్నంపై కేంద్రానికి సీఎం చంద్రబాబు ప్రతిపాదన
- కేంద్ర మంత్రి సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- మొత్తం రూ.590.91 కోట్ల సాయం అందించాలని విజ్ఞప్తి

**అమరావతి,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులైన దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి కేంద్ర సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## విభేదాలను పక్కన పెట్టి
# కలిసికట్టుగా పనిచేయాలి
### కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

- 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్
- ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందన్న కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు.

# 41 మంది
# మావోయిస్టుల లొంగుబాటు

- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన 40 మంది మావోలు
- లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి నేతలు
- ఆపరేషన్ కగార్, కీలక నేతల మృతితో బలహీనపడిన పార్టీ
- మధ్యాహ్నం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించనున్న పోలీసులు



**హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 40 మంది మావోయిస్టులు ఈరోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి కీలక నేతలతో పాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించేందుకు డీజీపీ శివధర్ రెడ్డి ఇవాళ మధ్యాహ్నం 2:30 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు.



## ఢిల్లీని కమ్మేసిన దట్టమైన
# పొగమంచు

- 152 విమానాల రద్దు
- ఢిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యం
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఎయిర్‌లైన్స్

**న్యూఢిల్లీ,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీని కారణంగా దృశ్య స్పష్టత తీవ్రంగా పడిపోవడంతో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీ విమానాశ్రయంలో ఒకే రోజు 152 విమానాలను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. రద్దయిన వాటిలో 79 ఇతర గమ్యస్థానాలకు వెళ్లేవి ఉంటే, 73 నగరానికి వచ్చేవి ఉన్నాయి.

## యువత భవిష్యత్తుపై
# జగన్‌కు ఎందుకంత ద్వేషం?

- ఏపీలో లక్ష ఉద్యోగాలను వైసీపీ అడ్డుకుంటోందని లోకేశ్ ఆరోపణ
- టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలపై పిల్స్ వేస్తున్నారని విమర్శ
- యువత భవిష్యత్తుపై జగన్‌కు ద్వేషం ఎందుకని సూటి ప్రశ్న



**అమరావతి,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు రాకుండా వైసీపీ కుట్ర చేస్తోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను ఉద్దేశించి ఆయన సోషల్ మీడియా వేదికగా ఘాటు విమర్శలు చేశారు.రాష్ట్రంలో లక్షకు పైగా ఉద్యోగాలను సృష్టించే పలు ప్రతిష్ఠాత్మక సంస్థల ప్రాజెక్టులకు వైసీపీ పిల్స్ (ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు) వేస్తూ అడ్డుపడుతోందని మండిపడ్డారు.

# ప్రభాకర్‌రావుకు మరో షాక్
### ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు



**హైదరాబాద్,డిసెంబర్19,(నిజం చెప్తుతాం)**
అనధికార ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ టి. ప్రభాకర్ రావు సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు కస్టడీ పొడిగించారు. సిట్ దర్యాప్తు కోసం ప్రభాకర్ రావు కస్టడీని సుప్రీంకోర్టు పొడిగించింది. ఈనెల 25 వరకు ప్రభాకర్ రావు కస్టడీ పొడిగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇంటి నుంచి ఆహారం, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు అనుమతించింది. విచారణను జనవరి 16కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఇచ్చోడ మోటార్స్ ఆధ్వర్యంలో సర్పంచ్ కొడప జలై జాకు కు ఘన సన్మానం

ఇచ్చోడడిసెంబర్ 19(నిజం చెపుతాం ) :మండల కేంద్రంలో గల హీరో ఇచ్చోడ మోటార్స్ ఆధ్వర్యంలో ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన కొడప జలై జాకు ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మోటార్స్ మేనేజర్ మార అనిల్ రెడ్డి ,ప్రశాంత్ ,మరియు మాజీ ఐటీడీఏ డైరెక్టర్ తులసిరాం,బీసీ యువ నాయకుడు మహేందర్ తది తరులు పాల్గొన్నారు.



## తోషం తాండ నూతన సర్పంచ్ ను సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 19 (నిజం చెప్తం న్యూస్ ప్రతినిధిగుడిహత్నూర్ మండలం లోని, తోషం తాండ సర్పంచ్ గా గెలుపొందిన, జాదవ్ జితేందర్ ను నేరడిగొండ లోని తన నివాసం లో, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు, గెలుపొందిన సర్పంచ్, మరియు స్థానిక బి అర్ ఎస్ నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సహంతో ముందుకు వెళ్లాలని, ఎమ్ పి టి సి మరియు జడ్ పి టి సి ఎన్నికల్లో కూడా గెలుపొంది ప్రజల మన్ననలు పొందాలని ఆయన అన్నారు, గెలుపొందిన సర్పంచ్ డి సి సి అధ్యక్షుడు నరేష్ జాదవ్ స్వగ్రామం కావడం గమనార్హ ము.



## బోథ్‌లో ఖాళీ అవుతున్న బీజేపీ

**- మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు బీఆర్ఎస్ లో చేరిక**

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బోథ్ డిసెంబర్ 19(నిజం చెపుతాం):మండల కేంద్రంలోని కౌట గ్రామానికి చెందిన బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు, తాజా మాజీ విడిసి చైర్మన్ బడాల శ్రీకాంత్ రెడ్డి గారు మరియు తాజా మాజీ వార్డ్ మెంబర్లు సింగడి పవన్ రెడ్డి, నోముల నరేష్ రెడ్డి, అలాగే బీజేపీ సీనియర్ నాయకులు మేర రమణ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ తల్లి దగ్గర ఉంటే ఎంత క్షేమంగా ఉంటుందో తెచ్చిన రాష్ట్రం కేసీఆర్ చేతిలో అంటే క్షేమంగా ఉంటుందని నమ్మి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిపక్షంలో సైతం పాటు పడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంకల్పాన్ని గౌరవించి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, భీంరెడ్డి, దనందాస్ రెడ్డి, చెన్ రెడ్డి, మంగల్ ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, సద్దాం, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లను సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 19 (నిజం చెపుతాం ప్రతినిధి)గుడిహత్నూర్ మండలం లోని వైజాపూర్ సర్పంచ్ గా గెలుపొందిన మాడవి సీతబాయి, ఉపసర్పంచ్ గా గెలుపొందిన అల్లూరి రమేష్ రెడ్డి ని స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసం లో ఘనంగా సన్మానించారు.వారి వెంట గ్రామస్తులు మరియు బి అర్ స్ నాయకులు ఉన్నారు.



## ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన, జిల్లా డిసిసి అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 19 (నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి)అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని హైదరాబాదులోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ . ఈ సందర్భంగా ఆయన ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల గురించి చర్చించి ఆదిలాబాద్ జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. వారి తో పాటు ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెద్మ బొజ్జు పటేల్ , మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి , నిర్మల్ మాజీ డిసిసి శ్రీహరిరావు , ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్యాం నాయక్ లోక భూమారెడ్డి ఉన్నారు.



## నేరడిగొండ నూతన సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - దంపతులు

నేరడిగొండ డిసెంబర్ 19(నిజం న్యూస్, ప్రతినిధి ) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లో బుధవారం జరిగిన మూడవ విడత ఎన్నికల్లో, నేరడిగొండ మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థి ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలిసి ఆశీర్వదాం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు వారిని సన్మానించి అభినందించారు.



## మల్కాపూర్ నూతన సర్పంచ్‌ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్ డిసెంబర్ 19 (నిజం న్యూస్ ప్రతినిధి) గుడిహత్నూర్ మండలం లోని నూతనంగా గెలుపొందిన మల్కాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్ర అనిత, మరియు ఉపసర్పంచ్ కుమ్ర కిషన్ ని, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, వారి నివాసం లో ఘనంగా సన్మానించారు, వారి గెలుపు కోసం పాటుపడిన గ్రామస్థులను, బి అర్ ఎస్ కార్యకర్తలను, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం!!

జన్నారం,డిసెంబర్ 19,(నిజం చెపుతాం న్యూస్)లక్షెట్టిపేట,దండేపల్లి మరియు జన్నారం విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా నేడు అనగా 20/12/2025 శనివారం రోజున 132/33 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల దృశ్య ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లక్షెట్టిపేట ఏడిఈ ఎం.ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.దండేపల్లి,లక్షెట్టిపేట మరియు జన్నారం మండలాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని వారు కోరారు.



## సిరిచెల్మ సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

**- కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**

ఇచ్చోడ డిసెంబర్ 19(నిజం చెపుతాం) బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇచ్చోడ మండలం లోని సిరిచెల్మ గ్రామ నూతన సర్పంచ్ కాల రవి అలాగే అగ్గిముల ఉప సర్పంచ్ అజీమ్ సుల్తాన్ శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి,నేరడిగొండ మైనార్టీ చైర్మన్ వకీలు, బోథ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజయ్య , కేశవపట్నం మాజీ సర్పంచ్ సబీర్,నాయకులు ఇక్బాల్, భూతి లక్ష్మణ్, ఎండీ సద్దాం పాల్గొన్నారు.



## అభివృద్ధి దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- ధన్నూర్ బి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన**

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**

బోథ్ డిసెంబర్ 19(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయంలో బోథ్ మండలం లోని ధన్నూర్ గ్రామ నూతన సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి ఉప సర్పంచ్ కారం సుజాత అదేవిధంగా వర్డ్ మెంబర్లాని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధన్నూర్ గ్రామాభివృద్ధి కి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తానని ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ధన్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్

**- బోథ్ నియోజకవర్గంలో గులాబీ జోష్**

**- రానున్న ఎన్నికల గెలుపే లక్ష్యంగా అడుగులు**

**- కండువాలు కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఆదిలాబాద్ డిసెంబర్ 19(నిజం చెపుతాం) : అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ దాసరి లింగన్న తో పాటు ముసుకు వైసప్ రెడ్డి, కొప్పుల చిన్న మల్లయ్య, పెద్ద మల్లయ్య, నడిపి మల్లయ్య, కుమ్మరి లింగన్న, గడ్డం వినోద్ కుమార్, కొమ్ముల మధు, బెతవార్ శ్రీనివాస్, దాసరి భూమన్న శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేస్తున్న సేవను ఆహ్వానించి వారి అడుగుజాడల్లో సుంకిడి గ్రామ అభివృద్ధిలో భాగమవుతారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించేది బీఆర్ఎస్ పార్టీనే అని, అందరూ పార్టీ బలోపేతం కోసం కష్టపడితే పార్టీ పేరే అధికారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, సర్పంచ్ మగ్గిడి నర్సమ్మ ప్రకాష్, ఉప సర్పంచ్ జాదవ్ అజయ్, నాయకులు అభిరాం రెడ్డి, గ్రామ కమిటీ పెందపు మహేందర్, మేకల వెంకన్న, ఆశన్న యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ జలై జాకు సన్మానం

**- అధ్యక్షులు సోయం బాపూరావు**

ఇచ్చోడ డిసెంబర్ 19(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలుపొందిన జలై జాకు కు శుక్రవారం మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ను మర్యాదపూర్వక%శీ%గా కలిశారు. దింతో వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు సెట్, షైక్ శైరాజ్, షైక్ అసిఫ్, సాదిక్ భాయి తదితరులు ఉన్నారు.



## ధన్నూర్ - బి గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

నేరడిగొండ / బోథ్ డిసెంబర్ 19( నిజం న్యూస్, ప్రతినిధి ):నేడు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయంలో బోథ్ మండలం లోని ధన్నూర్ గ్రామ నూతన సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి ఉప సర్పంచ్ కారం సుజాత మరియు వర్డ్ మెంబర్లాని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధన్నూర్ గ్రామాభివృద్ధి కి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తానని ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ధన్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.



## కేశంపేట అంబులెన్స్ ఆకస్మితక తనిఖీ

కేశంపేట డిసెంబర్ 19 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో అంబులెన్స్ ఆకస్మికంగా ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ తనిఖీ చేశారు,మనం పనితీరు, వైద్య పరికరాలు,అత్యవసర సమయంలో వినియోగించే మెడికల్ సామాగ్రి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు, అత్యవసర పరిస్థితులలో ఎలాంటి ప్రమాదాల్లో అయినా అంబులెన్స్ ను ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు, 108 సిబ్బందికి ఎటువంటి పరిస్థితుల్లోనైనా ప్రజలందరికీ అందుబాటులో ఉండి అంబులెన్స్ సేవలను దించాలని సూచించారు.



# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్

**- బోథ్ నియోజకవర్గంలో గులాబీ జోష్**
**- రానున్న ఎన్నికల గెలుపే లక్ష్యంగా అడుగులు కండువాలు కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



గుడిహత్నూర్ డిసెంబర్ 19 (నిజం చెప్తం ప్రతినిధి)తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ దాసరి లింగన్న తో పాటు ముసుకు వైసప్ రెడ్డి, కొప్పుల చిన్న మల్లయ్య, పెద్ద మల్లయ్య, నడిపి మల్లయ్య, కుమ్మరి లింగన్న, గడ్డం వినోద్ కుమార్, కొమ్ముల మధు, బెతవార్ శ్రీనివాస్, దాసరి భూమన్న, తదితరులు ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అనిల్ జాదవ్, చేస్తున్న సేవను ఆహ్వానించి వారి అడుగుజాడల్లో సుంకిడి గ్రామ అభివ ృద్ధిలో భాగమవుతారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాట్లాడుతూ.. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలను గుర్తించేది బీఆర్ఎస్ పార్టీనే అని, అందరూ పార్టీ బలోపేతం కోసం కష్టపడితే పార్టీ పేరే అధికారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, సర్పంచ్ మగ్గిడి నర్సమ్మ ప్రకాష్, ఉప సర్పంచ్ జాదవ్ అజయ్, నాయకులు అభిరాం రెడ్డి, గ్రామ కమిటీ పెండపు మహేందర్, మేకల వెంకన్న, ఆశన్న యాదవ్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ధ్యాన మహాయాగం- 4 ప్రారంభం





**- ఏర్పాట్లు పూర్తి చేసాం : ట్రస్ట్ సభ్యులు**

నిజం చెబుతాం డిసెంబర్ 19 ( కడ్తాల్ ): మహేశ్వరం మహా పిరమిడ్ పత్రీజీ ధ్యాన మహాయాగం - 4 ను దిగ్విజయం చేయాలి. పిరమిడ్ టెస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ మండలం హన్మాస్ పల్లి మహేశ్వరం మహా పిరమిడ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రపంచశాంతి,సంపూర ఆరోగ్యం కోసం ఒక ప్రయత్నంగా ప్రతి సంవత్సరం లానే డిసెంబర్ 21 నుంచి 31 వరకు పత్రీజీ ధ్యాన మహాయాగం 4 ఉదయం 7 నుంచి ప్రారంభమై రాత్రి 10 వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతిరోజు 6:00 గంటల పాటు ధ్యానంలో నిమగ్నం కానున్నారని, మహాయాగం-4 లో పాల్గొనే ధ్యానులకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ప్రతిరోజు లక్ష మందికి పైగా అన్నప్రసాద వితరణ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పిరమిడ్ ప్రాంగణంలో అఖండ ధ్యాన మందిరం, పత్రీజీ శక్తి స్థల్ తోపాటు ఎన్నో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సంపూర ఆరోగ్యం కోసం ప్రముఖుల ఉపన్యాసాలు, ప్రత్యేకమైన న ృత్యాలు, యువతకు, చిన్న పిల్లలకు ధ్యాన శిక్షణ తో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు. సుమారు వేలాదిమంది యొక్క మహేశ్వరం మహా పిరమిడ్ పత్రీజీ ధ్యాన మహాయాగం-4 ను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దామోదర్ రెడ్డి, మాధవి, నారాయణ, మహేశ్వరి, చంద్రశేఖర్, శివప్రసాద్, మీడియా ఇంచార్జ్ భాస్కరానంద, సర్పంచులు శ్రీను నాయక్, సేవ్య నాయక్, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధుల ఖర్చుల వివరాలు ఇంటర్నెట్ లో ఉంచాలని సుప్రీం కోర్ట్ లో పిల్ పిటిషన్ దాఖలు చేసిన ప్రముఖ సామజిక నేత అందె రఘు.



శేర్లింగంపల్లి డిసెంబర్ 19 శుక్రవారం ( నిజం చెపుతాం న్యూస్ ) అందే రఘు శేర్లింగంపల్లి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నేను భారతదేశం లో ప్రభుత్వ నిధులు అభివ ృద్ధి, మరియు పథకాల కోసం ఎంత ఇస్తున్నారు అవి ఎందుకోసం ఖర్చు చేస్తున్నారు. ఆ వివరాలు ప్రజలు సమాచార హక్కు చట్ట%శీ% క్రింద (%=×%) దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండా స్వచ్ఛందంగా ఇంటర్నెట్ లో పొందు పర్చాలి. ఎందుకంటే ఇది ప్రజాధనం. ఖర్చుల వివరాలు ఇంటర్ నెట్ ఉంచడం వల్ల ప్రజలకి ప్రతీ రూపాయి ప్రభుత్వ%శీ% ఎందుకోసం ఖర్చు చేస్తుందో స్పష్టంగా తెలుస్తుంది.ప్రజలకి ప్రభుత్వానికి మధ్య పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. అని14-10-2025 రోజున సుప్రీం కోర్టు లో భారత రాజ్యాంగ%శీ% ఆర్టికల్ 32 కింద ప్రజా ప్రయోజన వాజ్య%శీ% (పిల్) పిటిషన్ దాఖలు చేశాను. అది దాఖలైనది.ఫైల్ నెంబర్, 4061/2025. త్వరలో విచారణకు వస్తుంది. విచారణ లో ఎలాంటి తీర్పు వస్తుందో అని దేశమంతా ఉత్కంఠ నెలకొంది.

# కేశంపేట గ్రామపంచాయతీ అభివృద్ధి నా బాధ్యత

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- ఎమ్మెల్యేను కలుసుకున్న కేశంపేట సర్పంచ్ బోజ్జం సంతోష శ్రీశైలం**



కేశంపేట డిసెంబర్19(నిజం చెపుతాం)కేశంపేట గ్రామపంచాయతీ అభివ ృద్ధి బాధ్యత తనదని గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం, వార్డు సభ్యులు శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే శంకర్ సర్పంచ్ భోజ్జం సంతోష శ్రీశైలం తదితర వార్డు సభ్యులను అభినందించి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ సహకారంతో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలను పంచాయతీ ద్వారా చేపట్టేందుకు నిధులను తగినంతగా కేటాయిస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ఐక్యత ద్వారానే అనేక అభివ ృద్ధిని సాధించవచ్చు అని ఆయన సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా గ్రామ స్వరాజ్యాన్ని కాపాడేందుకు గ్రామపంచాయతీలను పటిష్టం చేసేందుకు క ృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# బాపన్ పల్లి సర్పంచ్ గవినోల శ్రీనివాస్‌కు ఘన సన్మానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రం లోని శాసనపల్లి రోడ్డు లో ఉన్న బాపనపల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గవినోళ్ళ శ్రీనివాస్ ను గురువారం ఆయన కార్యాలయంలో లోకుర్తి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయినా జోగు రాజు,క్యాతన్ పల్లి గుండు, కాందేన్ పల్లి హన్మంతు, తోక నారాయణరెడ్డి, అభంగాపూర్ గ్రామ యువకులు ఆయనను అభినందించి ఘనంగా సన్మానించారు. తదనంతరం గవినోళ్ల శ్రీనివాస లోకుర్తి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయినా జోగు రాజును షాలువ కాపీ ఘనంగా సన్మానించారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లో లోకుర్తి సాయి గ్రామా నాయకులు పాల్గొన్నారు.

# నాటు సారా నిండు ప్రాణం... తీసింది..

**-బెల్ట్ షాపులకు దీటుగా.. ఇండ్లలో నాటు సారా దుకాణాలు**
**-లెమన్ డ్రింక్ బాటిల్ తో.. వందకు మూడు...ఆఫర్**

చర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం) నాటు సారా ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. గొమ్ముగూడెం గ్రామంనికి చెందిన ఒల్లె చంద్రం (40)నాటు సారా గత రెండు రోజుల నుండి సేవించడంతో గురువారం రాత్రి మ ృతి చెందాడు,గ్రామంలో కోట్ల నాగలక్ష్మి. మోట్ల లక్ష్మి. బట్టి అమ్మాజీ ముగ్గురు విచ్చలవిడిగా నాటు సారా విక్రయాలు జరుపుతున్నారు సుదూర ప్రాంతాల నుండి ద్విచక్ర వాహనాలపై వందలాది లీటర్లు. దుమ్మగూడెం మండలంలోని సుజ్ఞానపురం,చర్ల మండలం లోని తిమ్మిరి గూడెం గ్రామాల నుండి నాటుసార సరఫరా అవుతుంది, ఉదయం మొదలుకొని అర్ధరాత్రి వరకు ఇళ్లల్లో నాటుసారా అమ్మకాలు జరుపుతున్నారని రోజు కష్టపడి పని చేసిన కూలి డబ్బులు నాటు సారా దుకాణాలకి సరిపోతున్నాయని గ్రామాల్లోని మహిళలు ఆరోపిస్తున్నారు. దుకాణదారులను అడిగితే మా ఇష్టం మీ భర్తలను తాగకుండా చూసుకోండి అంటూ సమాధానం ఇస్తున్నారని. ఎక్సేంజ్ అధికారులు వచ్చిన మమ్మల్ని ఏమి చేయలేరంటూ వాగ్వివాదనికి వస్తున్నారని గ్రామంలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

**బెల్టు షాపులకు దీటుగా నాటు సారా దుకాణాలు...**

మండలంలో ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులకు దీటుగా నాటుసార దుకాణాలు ఇళ్లల్లో వెలిశాయి. ఉదయాన్నుంచి రాత్రి పది గంటల వరకు విచ్చలవిడిగా నాటు సార విక్రయాలు జరుగుతున్నాయి అర్ధరాత్రి సుదూర ప్రాంతాల నుండి మోటార్ సైకిల్ పై వందలాది లీటర్లు రవాణా చేయడంతో అద్దు అదుపు లేకుండా పోయింది,దీంతో మద్యం మత్తుకు అలవాటు పడిన పెద్దలు యువకులు. వంద రూపాయలకు మూడు లెమన్ బాటిల్లు ఆఫర్ అనడంతో మద్యం మత్తులో తిండి తిప్పలు లేకుండా ప్రాణాలు కోల్పోతున్నారు దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి..

**-ఎక్సైజ్ అధికారాలు ఎక్కడ...**

గ్రామాలలో విచ్చలవిడిగా నాటు సారా విక్రయాలు జరుగుతున్న ఎక్సేంజ్ అధికారులు ఎక్కడ జాడ కనబడడం లేదని వివిధ గ్రామాల మహిళలు ఆరోపిస్తున్నారు. నాటు సారా కారణంగా గ్రామాలలో అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోతున్నారని గొమ్ముగూడెం గ్రామంలో గత ఆరు నెల క్రితం నాటు సారా కారణంగా ఓ వ్యక్తి చనిపోవడంతో గ్రామస్తులు నాటు సారా విక్రయ దారులకు గట్టిగా మందలించడంతో కొద్ది రోజులు విక్రయాలు జరపకుండా ఆపి మళ్ళీ విక్రయాలు జోరుగా జరుపుతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు ఎక్స్చేంజ్ అధికారులు నాటుసారా విక్రయాలపై ద ృష్టి సారించి గ్రామంలో నాటు సారా లేకుండా చర్యలు చేపట్టాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు



# పంచాయితీల అభివృద్ధికి నా వంతు సహకారం చేస్తా... మంత్రి తుమ్మల..

**-గెలుపొందిన సర్పంచులకు ఘన సన్మానం..**



చర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం) మండలంలోని పంచాయతీల అభివ ృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ. రోడ్డు భవనాల, చేనేత,జౌళి, సహకార శాఖామ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందరరేగా కాంగ్రెస్ నాయకులు చర్ల మండలం లో నూతనంగా ఎన్నికైన చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల క ృషా ర్జున రావు, ఉంజుపల్లి సర్పంచ్ కాక సావిత్రి, ఉపసర్పంచ్ పగిడయ్యలను గండుగులపల్లి స్వగ ృహం లో శుక్రవారం శాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పట్ల భాద్యతతో వ్యవహరిస్తూ పంచాయతీ లను సమగ్ర అభివ ృద్ధిచేయాలనినే లక్ష్యంగా ముందుకు పోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో చర్ల పి.ఎ. సి. ఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, చీమకుర్తి సాయి చరణ్, కె ఎస్ కె మురళీధర్ నాయుడు, వల్లే శ్రీకాంత్. బో ర పెద్ది రాజు,సుందరి సురేష్,వొల్లే శ్రీకాంత్. మాజీ ఎంపీటీసీ కాక ధర్మయ్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




భద్రాచలం డిసెంబర్ 19(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖిమహిళా మండలి ఆధ్వర్యంలో80 మంది పిల్లలకు 240 నోట్ బుక్స్, బట్టలు, చాక్లెట్లు, బిస్కెట్లు, కేక్స్, గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందరరేగా 80 మంది పిల్లలకు సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చిందని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు శ్రీ విద్యాభ్యాస్ ఎడ్యుకేషనల్ చారిటీ ట్రస్ట్ లో చదువుతున్న 80 మంది పిల్లలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని నరాల. సత్యనారాయణ ఈ సందరరేగా తెలియజేశారు. శ్రీ విద్యాభ్యాస్ ఎడ్యుకేషనల్ చారిటీ ట్రస్ట్ లో చదువుతున్న 80 మంది పిల్లల కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని, భగవంతుడు వారికి ఎప్పుడూ అండగా ఉండాలని, వారు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సఖి సభ్యులు స్వర లత, లక్ష్మీ బాయి, వరలక్ష్మి, సుజాత, దీప్తి, రమాదేవి, పద్మ, స్వరూప, సత్యవతి,రమా,లక్ష్మి, హేమలత, జ్యోతి, స ృజన,రాణి, కీర్తన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వెడల్పు చేయాలని కమిషనర్‌కు బిజెపి వినతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్రంలోని హైద్రాబాద్ రోడ్ సత్యసాయి కాలనీ లో ఉన్న డ్రైనేజీ నీ వెడల్పు చేసి ఇబ్బందులు తొలగించాలని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్రెడ్డి గురువారం మున్సిపల్ కమిషనర్ నర్సయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన డ్రైనేజీ వెడల్పు లేకపోవడం వల్లచిన్న పైపులు ఉండడంతో వాటిలో ప్లాస్టిక్ కవర్లు, బాటి ళ్లు పేరుకు పోయి మురుగు నీరు జామ్ అవుతుందనీ దాంతో కాలనీ లో మురికి కాలువలో నీరు నిలిచిపోయి దోమల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే డ్రైనేజీ కాలువను వెడల్పు చేసి ఇబ్బందులు తొలగించాలని కమిషనర్ ను కోరారు.

# మానవ నాగరికత అభివృద్ధికి వ్యవసాయమే పునాది

**- ప్రజలకు పథకాల మీద అవగహన అవసరం.**
**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 ( నిజం చెపుతాం)మానవ నాగరికత కు వ్యవసాయమే ఆధారమని పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మి పతి గౌడ్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని భైరంకొండ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ వ్యవసా యం అంటే ఆహారం, పశుగ్రాసం, నార, ఇంధనం కోసం మొక్కలను, జంతువులను పెంచడం, భూమిని సాగు చేయడంబీ ఇది మానవ నాగరికతకు మూలం, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, ఇందులో పంటలు పండించడం, పశుపోషణ, నీటి యాజమాన్యం, సాంకేతికత వినియోగం ముఖ్యమైన అంశాలు, ఆధునిక కాలంలో సేంద్రియ, ప్రక ృతి వ్యవసాయ పద్ధతులు ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయనీ అన్నారు.



# పట్టుదలతోగ్రూప్ 3 లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన "సాయి చంద్".

నేరేడుచర్ల, డిసెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మున్సిపాలిటీలో గ్రూప్ 4 లో జూనియర్ అకౌంటెంట్ గా ఉద్యోగం సాధించి నేరేడుచర్ల మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న కీత సాయి చంద్ టీ జీపీఎస్ సంస్థ నిన్న విడుదల చేసిన గ్రూప్ 3 లో టీజీపిఎస్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించినందుకు గాను నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ సాయి చందుకు శుభాకాంక్షలు తెలిపినారు.



# పట్టుదలతో చదివితే ఎంతటి విజయమైనా సాధించవచ్చు ఎదురుగట్ల రమేష్

**- గ్రూప్ 3 ఫలితాలలో లో ఉద్యోగం సాధించాను**



నేరేడుచర్ల డిసెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎదురుగట్ల రమేష్ గతంలో గ్రూప్ 4లో ఉద్యోగం సాధించి సూర్యపేట మున్సిపాలిటీలో లో ఉద్యోగం చేస్తున్న ఎదురుగట్ల రమేష్ కి గ్రూప్ 3 లో సీనియర్ అకౌంటెంట్ టి. జి. ఎల్. ఐ. స%శీ% స్ట లోఉద్యోగం సాధించారు నేరేడుచర్ల మండలం నూతన గ్రామపంచాయతీ లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన రమేష్ కు పేదరికంతో కష్టపడి చదివి చదివే మార్గమని సత్యాన్ని గ్రహించారు రమేష్ మాటల్లో తెలిపారు గ్రామస్తులు అందరూ కుటుంబ సభ్యులు బంధువులు ఎదురుగట్లరమేష్ కి అభినందనలు తెలిపారు

# ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు

**- డిసెంబర్ 22 నుంచి 24 వరకు నాగారం మండలం ఫణిగిరిలో పోటీలు**

**- కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో**

**- అధ్యక్షులు బొంత కొండ్ల సురేష్**



నాగారం డిసెంబర్ 19.నిజం చెపుతాంనాగారం మండలం ఫణిగిరి గ్రామంలో కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ క్రీడా పోటీలు డిసెంబర్ 22 నుంచి 24 వరకు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ సందరరేగా సంఘం అధ్యక్షులు బొంత కొండ్ల సురేష్ శుక్రవారం మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడాసూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు.

- ప్రథమ బహుమతి... ₹10,016...మరియు షీల్డు
- ద్వితీయ బహుమతి... ₹8,016..మరియు షీల్డు
- త ృతీయ బహుమతి... ₹6,016.. మరియు షీల్డు
- చతుర్థ బహుమతి... ₹5,016...మరియు షీల్డు

పోటీల్లో పాల్గొనదలచిన జట్లకు ఎంట్రీ ఫీజు రూ. 500గా నిర యించినట్లు తెలిపారు. క్రీడా పోటీలు ఫణిగిరి గ్రామంలోని సిఎస్ఐ డేకేరు సెంటర్ గ్రౌండ్లో జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ కబడ్డీ క్రీడోత్సవాలు విజయవంతం కావాలని గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై యువతను ప్రోత్సహించాలని కరుణ యువజన సంఘం సభ్యులు కోరారు... సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్.. 9100770810, 8179401645.9573030199.9391314841

# సూర్యాపేట జిల్లా ముత్య శాఖ సొసైటీ ఆధ్వర్యంలో చెప పిల్లల పంపిణి కార్యక్రమం

నేరేడుచర్ల, డిసెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా నేరేడుచర్ల మండలం ఊర చెరువులలో చెప పిల్లలు చేసిన విధానం నేరేడుచర్లలో 75000 దిర్శించర్ల 75000 చింతకుంట్ల 1,20,000 బోదలదిన్న 1,20,000 చేప పిల్లల పంపిణీ ఎంపీడీవో శ్యాంసుందర్ రెడ్డి ఏవో జావిద్ ఏఈఓ నిర్మల గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు సూర్యాపేట జిల్లాముత్స్య పరిశ్రమ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్, మల్లికార్జున్ ముత్యశాఖ సిబ్బంది చిల్లేపల్లి, బోదల్ దిన్న ఊర చెరువు ముత్య సహకార సంఘ సొసైటీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# రోల్లవారిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు

నేరేడుచర్ల, డిసెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్రోల్ల వారి గూడెం గ్రామపంచాయతీసర్పంచ్ ఎలక్షన్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై సర్పంచ్ ఎలక్షన్ ఘర్షణలో అధికార పార్టీ నాయకుల దౌర్జన్యం చేసి పోలీసులు తో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై లాఠీ ఛార్జీ చేయడం జరిగింది, శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు , మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్ ,బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బుడిగె సతీష్,రోల్లవారి గూడెం వెళ్ళి గాయపడ్డ కుటుంబాలను పరామర్శించడం జరిగింది..ఎవరు కూడా అధైర్య పడొద్దు అని, ప్రతీ ఒక్కరి కి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెపుతాం, అందరికీ అండగా ఉంటామని, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు గారు భరోసా ఇవ్వడం జరిగింది.గాయపడ్డ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది



# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- సీఐ జి చరమందరాజు**

హుజూర్ నగర్ డిసెంబర్ 19 నిజం న్యూస్ ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చరమంద రాజు హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులువైవాహిక జీవితం %ు% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# అమావాస్య సందరరేగా వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో "మహా అన్నదాన" కార్యక్రమం

నేరేడుచర్ల, డిసెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్:శ్రీ వాసవి కాన్యకా పరమేశ్వరి సేవ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందరరేగా "మహా అన్నదానం " జరిగినది. దాదాపు 800 మందికి దాతల సహకారంతో 12 నెలల నుండి జరుగుచున్నది. దాతలందరికి సేవ కమిటి పేరు పేరున ధన్యవాదాలు తెలియచేయుచున్నారు మరియు ఈ కార్యక్రమములో పాల్గొన్నా వారు .రాచకొండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ కందిబండ శ్రీనివాసరావు ఊట్కూరు నటరాజు ఉప్పల పుల్లయ్య పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఓరుగంటి గణేష్ పోతుగంటి సత్యనారాయణ గుండా సత్యనారాయణ నీలా రామ్మూర్తి పాల్వాయి గోపాలక ృష తడకమల్ల పరమేష్ నోములరామారావుచారుగుండ్లవెంకటేశ్వర్లు రాచకొండ రవి చిట్టిపోలు కామేశ్వరరావు ఇమ్మడి వెంకటేశ్వర్లు సాయి శ్రీరామ్ వీరవెల్లి శ్రీలత లక్ష్మీ శివాన ఇట్లు శ్రీ వాసవి కాన్యక పరమేశ్వరి సేవ కమిటి నేరేడుచర్ల



# గ్రూప్ 3 ఫలితాల్లో విజయం సాధించినటువంటి నర్సింగ్ విజయకుమార్ కి ఘన సన్మాన

హుజూర్ నగర్ డిసెంబర్ 19 నిజం చెపుతా న్యూస్ టీజీ పీఎస్సీనిన్న విడుదల చేసినటువంటి గ్రూప్ - 3 ఫలితాలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందినటువంటి పేదింటి బిడ్డనర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకమైన సందరరేగా హుజూర్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మరియు 15వ వార్డు యూత్ వారి ఆధ్వర్యంలో నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి అతనిని సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ నర్సింగ్ విజయ్ చాలా పేద కుటుంబం నుంచి వచ్చాడని తాను చిన్నప్పటి నుంచి కూడా చదువులో అందరికంటే ముందుండేవాడని, తను ఇప్పటివరకు కూడా చాలా కష్టపడి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ చదువుకున్నాడని, ఇదే సమయంలో కష్టానికే కష్టం అన్నట్లుగా వాళ్ల నాన్న గారు కాలం చేసినప్పటికీ కూడా అధైర్య పడకుండా పట్టువదలని విక్రమార్కుడిలాగ కష్టపడి తను ఈరోజు ఈ ఉద్యోగానికి ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమగాని నరసింహా గౌడ్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, రాతికింది వీరబాబు, బద్దుల నరేష్, కిట్టు, ఐల సాయి, అయిల అజయ్, నర్సింగ్ వినోద్, అఖిల్, లింగం నరేష్, పొనుగుపాటి విజయ్, గ్యాస్ వెంకటి, బత్తిని సత్యనారాయణ, మట్టపల్లి యాలాద్రి మరియు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర ఎరుకల కాంగ్రెస్ చైర్మన్ కూరాకుల కృష్ణ

గండిపేట్, డిసెంబర్ 19 (నిజం చెపుతాం): ఎరుకల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా కూరాకుల క ృష ను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఎరుకల వారికి గాంధీభవన్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు కోసం చర్చించినట్లు అంతేకాకుండా రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఎరుకల కాంగ్రెస్ కార్యకర్త క ృషి చేయాలని ఆయన ఈ సందరరేగా కోరారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా నియమించడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తు కార్య చరణ ఉమ్మడి పది జిల్లాల్లో ఉన్నటువంటి ఆదివాసి ఎరుకల కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఎరుకల కార్యకర్తకు అందే విధంగా చూస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ గా శ్రీరామ్ శివకుమార్, రాష్ట్ర కన్వీనర్ గా బుద్ద సత్యనారాయణ, అడ్వైజర్ లు కేంసారం ఎల్లయ్య, మానుపాటి వినోద్, ఉండాడి సత్యనారాయణ, రాష్ట్ర ఎరుకల మహిళ కాంగ్రెస్ కన్వీనర్ గా శ్యామల, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులుగా నల్లగొండ సమ్మయ్య, సోషల్ మీడియా చర్ల రమేష్ గా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా కిరణ్, మేడ శ్రీనివాస్, మోహన్, సుధాకర్, శ్రీనివాస్, వనం గంగయ్య, జయ బాబు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన సర్పంచ్ బొప్పిడి గోపాల్

కడ్తాల్ డిసెంబర్ 19 (నిజం చెపుతాం న్యూస్ ) మండల పరిధిలోని రావిచేడ్ గ్రామం రెండవ విడత స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా బొప్పిడి గోపాల్ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం ఆమె క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చ అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు హనుమంతు నాయక్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు మహేందర్ రెడ్డి, పవన్ కుమార్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# 22న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెలేర్ సుమ్మిట్




సోమాజిగూడ, డిసెంబర్ 19(నిజం చెప్తాం): ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సమగ్రంగా చర్చించేందుకు అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఏ పి ఎస్ ఏ ) ఈనెల 22న మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెలేర్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మిట్ విషయాలను అప్ప చీఫ్ అడ్వైజర్ మాజీ డిజిపి స్వరన్ జత్ సెన్, అధ్యక్షుడు కెప్టెన్ బుద్ధ ఏ ఆర్ ల తో కలిసి వివరించారు. కనీస వేతనాలను పెంచడం, వేతన సవరణ చట్టం వంటి అంశాలపై చర్చిస్తామని తెలిపారు. 44 వేల క్రితం ప్రారంభమైన ప్రవేట్ సెక్యూరిటీ వ్యవస్థ ప్రాముఖ్యత వారికి కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై పనిచేస్తుందని అన్నారు. ఇందులో చర్చించిన అంశాలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, రవీందర్, వెంకట నరసింహారావు, రాధిక ఏం నాథ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భద్రాచలం పట్టణంలో గంజాయి అమ్మే వారిపై సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి?

**- బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై ఎక్సైజ్ పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవాలి?**

**-ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది సాధన పల్లి సతీష్ డిమాండ్**

భద్రాచలం డిసెంబర్ 19(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం లో గల సిపిఐ డివిజన్ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది సాధన పల్లి సతీష్ పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా పట్టణ శివారు కాలనీలలో గంజాయి తాగుతున్న బ్యాచ్లు ఎక్కువయ్యాయని అదే విధంగా పట్టణంలో బెల్ షాప్ లో అధికంగా ఉన్నాయని వీటివల్ల యువత మద్యం మత్తులో మునిగిపోయి హత్యలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో భద్రాచలంలో హత్యలు చేయడం ఎక్కువయ్యాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. మద్యం సేవించినవాడు గంజాయి సేవించినా వారు ఏ విధంగా ఏ సమయంలో ఎక్కడ ప్రజలపై విరుచుకుపడతారు అని అని భద్రాచలం పట్టణంలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బయటికి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అని అన్నారు. భద్రాచలం పట్టణ పోలీసులు బృందాలుగా విడిపోయి శివారు కాలనీలలో గంజాయి మత్తుకి బానిసైన యువకులను గుర్తించి వారికి సరైనటువంటి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులను కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసు వారిని కోరారు. అదేవిధంగా హత్య చేసిన వారికి జిల్లా స్థాయిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి త్వరగా విచారణ జరిపించి వారికి కఠినంగా శిక్ష పడేలా చూడాలని న్యాయస్థానాలను కోరారు. అధికారులు కాలనీలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత ను గుర్తించి వారు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా వారికి కౌన్సెలింగ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాపులు నడిపే వారిపై పోలీసులు ,ఎక్సైజ్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేణి అశోక్ కుమార్, ఏ ఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నారపొంగు రమేష్ పట్టణ నాయకులు పసుపులేటి సాయి ఏఐవైఎఫ్ నాయకులు చీదరగడ్డ శేఖర్, క్రాంతి కుమార్ అభి ,మహేష్ భాస్కర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.




# వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న శ్రీ రంగనాథ స్వామి టెంపుల్..

**- ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి...**

**- వైకుంఠ నాధున్ని దర్శించుకోనున్న సుమారు రెండున్నర లక్షలు భక్తులు...**

గండిపేట్ డిసెంబర్ 19 (నిజం చెపుతాం): వైకుంఠ ఏకాదశికి జియాగూడలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు దేవస్థానం ఆచార్యులు శేషాచార్యులు, బద్రి లు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ సహాయ సహకారాలు అందుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా స్థానిక నాయకులతో పాటు ప్రజలందరూ సహకరించి ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఆలయం లో ఇటీవల మరమ్మతులు జరిగాయని, ఆలయం అంగరంగ వైభవంగా ముస్తాబ్ అవుతుందని వారు పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఈ నెల 30తేదీన ఉదయం రెండు గంటలకు మూలవిరాట్ కు అభిషేకం, మూడు గంటలకు వస్త్రాలంకారం, తోమాల సేవ, తిరుప్పావై సేవా కాలం బాల భోగ నివేదనం, మంగళ శాసనము అనంతరం ఉదయం 5:01 సమయానికి వైకుంఠ ద్వార దర్శనం, గరుడ వాహన అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కొనసాగుతుందని తెలిపారు. రాత్రి 7 గంటలకు ఐదు రోజుల రాపత్తు ఉత్సవ ప్రారంభం కొనసాగుతుందని, అర్ధరాత్రి వరకు స్వామివారి దర్శనం, అర్చన తీర్థ ప్రసాదములు కొనసాగుతాయని పేర్కొన్నారు. స్వామివారిని



దర్శించుకునేందుకు లక్షలాదిమంది నగరం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా దేవాలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని వారు ఈ సందర్భంగా తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ కేడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 14న ఉదయం శ్రీ గోదా రంగనాథ్ స్వామి వారికి అభిషేకం, రాత్రి 7 గంటలకు శ్రీగోద రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదములు కొనసాగుతాయని తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన దిర్శించర్ల సర్పంచ్

**- బుర్రి శ్రీనివాస్ యాదవ్ కు ఘనంగా సన్మానం.**

**- కమిషన్ మర్చంట్ ధాన్యం వ్యాపారస్తులు.**

నేరేడుచర్ల, డిసెంబర్ 19/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బుర్రి శ్రీనివాస్ యాదవ్ ను నేరేడుచర్ల దిర్శించర్ల కమిషన్ ధాన్యం వ్యాపారస్తులు సర్పంచ్ బుర్రి శ్రీనివాస్ యాదవ్ ను శాలవాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కమిషన్ ధాన్యం వ్యాపారస్తులు రాచకొండ శ్రీనివాసరావు, భువనగిరి అంజయ్య, చారి,నీలా శ్రీనివాస్ ,పోలిశెట్టి శ్రీనివాస్, యధా అనిల్, మాదూరి కార్తీక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండండి..

**- ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండండి..**

**- డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్స్ చేసి పోలీసులం అంటే నమ్మకండి..**

**- సైబర్ మోసం అని గుర్తిస్తే వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు నమోసు చేయండి..**

**- జిల్లా ఎస్పీ డా. శబరీష్.**




మహబూబాబాద్,19,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్) సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా,సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆవిష్కరించారు ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలను పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరాని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా, డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.సైబరక్రైమ్.గోవ్.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, గంద్రతి మోహన్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏజెంట్ పై దాడి

**- 18 మంది పై బైండోవర్ కేసు నమోదు**

**- ఎస్సై చలిగంటి నరేష్**

గరిడేపల్లి,డిసెంబర్ 19( నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో స్థానిక ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్ పై జరిగిన దాడి కేసులో 18 మంది పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు. బుధవారం రోజు జరిగిన ఘర్షణలో ఎడవెల్లి చంద్రారెడ్డి అనే మాజీ సర్పంచ్ కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా టిఆర్ఎస్ పార్టీ ఓటమిని అంగీకరించలేక కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్నటువంటి చంద్రారెడ్డి పై టిఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ సభ్యులు, కొందరు స్థానిక మరియు స్థానికేతరులు అయినా అల్లరి మూకలను వెంటబెట్టుకొని కౌంటింగ్ హాల్ పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో గాయపడిన ఎడవెల్లి చంద్రారెడ్డి



ఇచ్చిన ఫిర్యాదు మేరకు పది మంది పై కేసు నమోదు చేసి అదేవిధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ ఇంస్టాగ్రామ్ లలో ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన మరికొంతమందిని మొత్తం 18 మందిని శుక్రవారం రోజు హుజూర్నగర్ ఆర్డీవో ముందు బైండోవర్ చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపినారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐకి అవకాశం ఇవ్వండి



**- విభజన చట్టం బయ్యారం ఉక్కు పరిశ్రమ కై బిజెపి కేంద్ర ప్రభుత్వం స్పందించాలి**

**- సిపిఐ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి**

మహబూబాబాద్,19,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం స్థానిక వీరభవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో కట్లోజు పాండురంగా చారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ కి అవకాశం ఇవ్వాలని, ఉమ్మడి విభజన చట్టం 2014 లో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై బిజెపి కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలన్నారు ప్రజలను కోరారు ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వార్డు మెంబర్లకు పోటీ చేసిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు అనంతరం సన్మానించారు ఈ సందర్భంగా విజయ సారథి మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర గల సిపిఐ అనునిత్యం ప్రజల కోసం ఉద్యమిస్తుందన్నారు గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే ఎర్రజెండా ఉండాలన్నారు ముఖ్యంగా పట్టణ కేంద్రంలో సిపిఐ అనేక ఆందోళనలు ప్రజల కోసం నిర్వహిస్తుందన్నారు కార్మికుల కోసం రైతుల కోసం విద్యార్థుల కోసం ఉద్యోగస్తుల కోసం వ్యాపార వర్గాల కోసం అనునిత్యం ఉద్యమిస్తున్న సిపిఐ అభ్యర్థులకు రాబోయే ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు మహబూబాబాద్ జిల్లా కోసం ఉద్యమించిన పార్టీ సిపిఐ అన్నారు ఈ ప్రాంతంలో నాడు బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమించామని నేడు రైల్వే పరిశ్రమ కోసం దశలవారీగా ఉద్యమిస్తామని అది సాధించేవరకు పోరాటం ఆగదన్నారు రాబోయే ఎన్నికల్లో సిపిఐ కి అవకాశం ఇవ్వాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి నేతలు కట్లోజు పాండురంగ చారి పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి తండా సందీప్ చొప్పరి శేఖర్ బైసా స్వామి బానోత్ లింగ్య నాయక్ వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా మేక వీరన్న జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ కేదాసు రమేష్ వంకాయలపాటి చిరంజీవి తూటి వెంకటరెడ్డి చిర సత్యనారాయణ మంద భాస్కర్ కమటం ఉపేందర్ గెలిచినవార్డు మెంబర్లు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు గ్రామ కార్యదర్శులు శాఖల కార్యదర్శిలు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**- మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్య గౌడ్...**

మాడ్గుల డిసెంబర్ 19( నిజం చెపుతాం): గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని ఇర్విన్ మాజీ సర్పంచి గాదేమోని యాదయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడత జరిగిన సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని ఇర్విన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బావండ్లపల్లి కోటయ్య విజయం సాధించడం హర్ష దాయకమని ఆయన అన్నారు. ఈ మేరకు గ్రామంలోని మాజీ సర్పంచ్ గాదేమోని యాదయ్య గౌడ్ నివాసంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య ఉపసర్పంచ్ గాదేమోని దళపతి గౌడ్ లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తను సర్పంచ్ గా కొనసాగిన కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,విద్యుత్ సబ్ స్టేషన్ తొ పాటు అప్పటి ప్రభుత్వ సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఆయన



చెప్పారు. ఇర్విన్ నుండి రెడ్డి పురం, గంగానగర్ తండా ఇర్విన్ నుండి దిల్ ఖాన్ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని అదేవిధంగా ఇర్విన్ మండల కేంద్రంగా ఏర్పడే వరకు యువ పాలకవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే యువ పాలకవర్గానికి గ్రామ ప్రజలంతా మద్దతిస్తారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయట్ పోటీలకు నర్సంపేట సోషల్ వెలేఫేర్ గురుకుల విద్యార్థి ఎంపిక

నర్సంపేట 19 డిసెంబర్ 2025 (నిజం చెపుతాం న్యూస్ )నర్సంపేట సోషల్ వెలేఫేర్ గురుకుల నుండి 9వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ ఛాంపియన్ షిప్ - 2025. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిర్వహించిన రాష్ట్ర స్థాయిల పోటీల్లో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల నర్సంపేట విద్యార్థిఇ . పార్థు , 9వజాతీయ స్థాయి టెన్నికాయట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు, ఈ నెల 22-12-2025నుండి 26 -12-2025 వరకు జరిగే 9వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయట్ పోటీలు కేరళ రాష్ట్రంలో జరుగుతున్నట్లు పీడీ నరసయ్య , పి ఇ టి నరేష్ తెలిపారు, ఈ అభినందన కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, శ్రావణ్ కుమార్, శ్రీధర్ రావు, సూపరిడెంట్ సతీష్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చడం కూలీల పొట్టలు కొట్టడమే

**- బిల్లు ప్రతుల్ని తగలబెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నవ్యా.కా.స. కెవిపిఎస్**

మహబూబాబాద్, 19,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన స్కీం పథకాన్ని రద్దు చేయాలని వాటి ప్రతులు తగలబెట్టి నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య లికెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసి భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గారు అండ్ ఆ జీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025 జిఆర్ఏఎం జి ద్వారా కూలీల పొట్టలు కొట్టాలని బిజెపి సర్కార్ యోచిస్తుందని తక్షణమే ఆ బిల్లును రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ డిమాండ్ చేశారు వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ సూర్తితో పనిచేసే హక్కు ఉద్దేశంతో (ఎంఎంఆర్ఈజీఏ) చట్టం సాధించబడిందన్నారు బిజెపి 12 ఏళ్ల పాలన ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు అనేక చట్టాలను రద్దు చేస్తూ బిల్లుల రూపంలో తెస్తూ ఓవైపున కార్పొరేట్ శక్తులకు ఎర్రతి వాచి పరుస్తూ మరోవైపు కార్మికుల వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టే విధంగా ఇప్పటి రాజ్యాంగబద్ధంగా ఉన్నాం చట్టాలన్నీ తొలగిస్తుందన్నారు ఆ క్రమంలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేవలం గాంధీ పేరు మార్చడమే కాదని చట్టాన్ని పథకంగా మారుస్తుందని మారుస్తున్నారని చెప్పారు గతంలో పూర్తిగా నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిచే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40% బడ్జెట్ కేటాయించాలని నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధిని వందరోజుల పని దినాల నుండి 125 రోజులకు పెంచుతామన్న మాటలు నీటి మూటలుగా మారాయని చెప్పారు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కూలీలకు సరైన పద్ధతిలో పని కల్పించలేదన్నారు కేవలం 30 నుంచి 50 దినాలు మాత్రమే కల్పించి చట్టాన్ని నీరు కార్చారని చెప్పారు బడ్జెట్ కేటాయింపులలో కోత విధించారని విమర్శించారు ఆర్ఎస్ఎస్ బిజెపి సైదాంతిక పునాది నుండి మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ చేసిన చర్య సోషల్ నియమం అన్నారు నాడు స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన విధంగానే నేడు బిజెపి విధానం ఉందన్నారు ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ 210 దినాలు కల్పిస్తూ కనీస వేతనం అమలు అయ్యేటట్లు చేయాలన్నారు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లు తెచ్చిన విధంగా ప్రభుత్వం నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకంగా మారుస్తుందన్నారు ఈ విధానాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని చెప్పారు గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యాకాస. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య తేలూరి వీరభద్రం మచ్చ వెంకన్న పడిశాల కుమార్ చేపూరి గణేష్ తోకల వెంకన్న ఎస్కే ఖాదర్ బాబా పేరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గెలిచిన సర్పంచ్లకు బీజేవైఎం తరపున ధన్యవాదాలు

జడ్చర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలోని భారతీయ జనతా పార్టీ తరపున సర్పంచ్ ఎన్నికల లో గెలుపొందిన సర్పంచులకు జడ్చర్ల భారతీయ జనతా యువమోర్చా నాయకులు పిట్టల నరేష్ ధన్యవాదాలు తెలియజేశారు

## మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గారి తరపున కడమంచి యాదయ్య కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందజేత

జడ్చర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు భూరేడ్డి పల్లి గ్రామానికి చెందిన ఇటివలే రోడ్డు మ ృతి ఇట్టి విషయాన్ని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేన్న కేశవులు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి కి సమాచారం తెలియజేశారు, ఈ సందర్భంగా శుక్రవారం నివాసానికి వెళ్లి అతని భార్య కు మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి తరపున పంపించిన 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు....ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, శ్రీనివాస్ యాదవ్, మల్లెబోయిన్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్ ,చేన్న కేశవులు, గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి,రాజు,సంపత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు



## నూతనంగా ఎన్నికైన మల్లాపూర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన మాజీ మంత్రివర్యులు



జడ్చర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం) జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మల్లాపూర్ గ్రామ సర్పంచ్ పట్నం సంధ్య బంగారు మరియు వార్డు మెంబెర్స్ ను మాజీ మంత్రివర్యులు డ.సి.లక్ష్మారెడ్డిసన్మానించారు.అధికార పార్టీని ఎదిరించి పోరాడి విజయం సాధించిన సర్పంచ్, వార్డు మెంబెర్స్ కి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం శాలతో సన్మానించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించిన ఆ గ్రామ ప్రజలకు మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ జగ్గారెడ్డి డిప్యూటీ సర్పంచ్ అంజిరెడ్డి మాజీ సర్పంచ్ వెంకటయ్య దశరథ చారి శేఖర్ యాదవ్ బాలరాజు గౌడ్ కొప్పుల వెంకటయ్య బిమోజి కొప్పుల మన్యం రామచంద్రయ్య హుస్సేన్ లాలయ్య బోనాల ఆంజనేయులు వార్డు సభ్యులు శేఖర్ ప్రభావతి శేఖర్ పద్మ ఆంజనేయులు రవీందర్ నరేష్ గౌడ్ విరేష్ గౌడ్ బాలు ప్రశాంత్ మల్లేష్ రాములు తదితరులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కొట్లాటలు కాదుకల్సిఉండాలి గ్రామ అభివృద్ధిని సాధించాలి

జడ్చర్ల డిసెంబర్ 19 (నిజం చెపుతాం) నసురుల్లాబాద్ తండాలో ఊరుగోడవలో గాయపడి ఎస్వీఎస్ హాస్పిటలో చికిత్స పొందుతున్న పెంట్యా నాయక్ ను పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య. రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యాదర్శి ప్రణిల్ చందర్. మాజీ సర్పంచ్ శ్రీను. కరాటే శ్రీను పాల్గొన్నారు



## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన

రాజపేట,డిసెంబర్ 19(నిజంచెపుతాం) యూరియా కోసం ఇకపై రైతులు దుకాణాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఇంట్లో నుంచే మొబైల్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని రాజపేట మండల వ్యవసాయ అధికారి పద్మజ తెలిపారు. శుక్రవారం రాజపేట రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు తమ ఫోన్ లో ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసి, మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి, పట్టాదార్ పాస్ బుక్ నెంబర్ నమోదు చేసి, పంట వివరాలు ఎంటర్ చేస్తే తమ పంటకు ఎంత యూరియా అవసరమో ఆ మేరకు సంచులు బుక్ చేసుకోవచ్చని వివరించారు. చిన్న రైతులకు ఓకే విడతలో, మరియు పెద్ద రైతులకు విడతల వారీగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, పట్టేదారు పాసు బుక్ కు మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. యూరియా బుక్ చేసుకుని 24 గంటల్లో తమకు నచ్చిన డీలర్ దగ్గర లేదా సోసైటీల వద్ద కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.



## 3వ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025%--%26 ప్రారంభం ముఖ్య అతిథులుగా హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**- రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్**

**- క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం %--% ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల డిసెంబర్ 19, (నిజం చెపుతాం)జడ్చర్ల మున్సిపాలిటీలోని టీ జీ ఎం ఆర్ ఈ ఐఎస్ లో నిర్వహిస్తున్న 3వ జోష్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025%--%2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు . జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతమైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మన జిల్లా వాసిగా ఉండడం అద ృష్టకరమని తెలిపారు. రాష్ట్రంలో ట్రిబుల్ ఐటీ కళాశాల బాసరలో ఉండేది, కొత్తగా జడ్చర్ల మహబూబ్నగర్ మధ్యలో ట్రిబుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం జిల్లా ప్రజలు హర్షించాల్సిన అంశమని వివరించారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరూ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు , స్థానిక కౌన్సిలర్,ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పాత్రికేయ మిత్రులకు నమస్కారం దయచేసి ప్రచురించగలరు...

**- విప్లవోద్యమానికి ప్రాణం పోసిన వీరులు రామ్ ప్రసాద్ బిస్మిల్ ,అశాఖుల్లా ఖాన్**

**- షేక్ యూసుఫ్ ప్రముఖ బిల్డర్**

**- ఘనంగా స్వాతంత్ర సమర యోధుల 98వ వర్ధంతి**

మహబూబాబాద్, 19,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)స్వాతంత్ర్య సమరయోధులు, హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (ఏహ్ ఆర్ ఏ) వ్యవస్థాపకులు పండిట్ రామ్ ప్రసాద్ బిస్మిల్, అశాఖుల్లా ఖాన్ల 98వ వర్ధంతిని శుక్రవారం మానుకోట పట్టణంలోని కంకరబోడ్ కాలనీ (అషాఖుల్లా ఖాన్),భీం సాగర్ హాస్పిటల్(రామ్ ప్రసాద్ బిస్మిల్) ఎదురుగా నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అశాఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కందుల నాగరాజు మాట్లాడుతూ“దేశ సంపదను బ్రిటిష్ పాలకులు తమ దేశానికి అక్రమంగా తరలిస్తున్నారనే విషయం తెలుసుకున్న విప్లవ వీరులు అశాఖుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్, భగవతి చరణ్ వోహ్రా తదితరులు కలిసి కాకోరి వద్ద రైలును ఆపి ప్రభుత్వ ఖజానాను స్వాధీనం చేసుకున్నారు. ఆ సంపదను విప్లవోద్యమానికి మరియు పేద ప్రజల సంక్షేమానికి వినియోగించారు ఈ సంఘటనతో బెంబేలెత్తిన బ్రిటిష్ ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేయడానికి అనేక కుట్రలు పన్నింది.



విప్లవకారులను పట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. కొంతమంది దేశద్రోహులు బ్రిటిష్ పాలకులతో చేతులు కలిపి విప్లవ వీరుల జాడను వారికి తెలియజేశారు. చివరికి బ్రిటిష్ వారు రామ్ ప్రసాద్ బిస్మిల్, అశాఖుల్లా ఖాన్లను అరెస్టు చేసి ఉరిశిక్ష విధించారు. భారత మాత ఒడిలో వీరమరణం పొందిన ఈ విప్లవ వీరుల త్యాగం భారతీయ యువతకు చిరస్థాయిగా ప్రేరణగా నిలుస్తుంది” అని అన్నారు. షేక్ యూసుఫ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో రామ్ ప్రసాద్ బిస్మిల్,అశాఖుల్లా ఖాన్ ల పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉప కార్యదర్శి కుర్యావుల గంగాధర్ గౌడ్, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్,ఇస్మాయిల్ నాయక్,ఇమ్రాన్,ఫజల్, ఇమామ్ ,త్రినాథ్ ,ఇబ్రహీం, శంశు, అలీం పాషా,రమేష్, సలీం,యాదగిరి,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**- కన్నె స్వామీ పూజ**

**- శబరిమల యాత్రకు బయలుదేరు**



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 19 నిజం చెబుతాంమహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో బ్రాహ్మణపల్లి గ్రామంలోని ప్రసిద్ధ హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మరియు కన్య స్వామి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ విష నారాయణ పొట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో సాగింది. దేవాలయం ప్రాంగణం అంతా శబ్దమంత్రోచ్చారణలు, భజనలు, అయ్యప్ప నామస్మరణలతో మార్మోగిందిఇరుముడి కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాముల దీక్షలు తీసుకున్న భక్తులు సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. కన్య స్వామి పూజను శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ, స్వాములంతా శుద్ధత, నియమ నిష'లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో, దీపాలతో సుందరంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలు వేద మంత్రాల మధ్య ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించడంలో కందికొండ శీను స్వామి ముఖ్యపాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా జరిగాయి. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ప్రసాద పంపిణీని కూడా సక్రమంగా నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం స్వాములంతా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రేపు బ్రాహ్మణపల్లి నుండి శబరిమల అయ్యప్ప దర్శనార్థం స్వాములంతా బయలుదేరనున్నట్లు తెలిపారు. దీక్ష తీసుకున్న భక్తులు శాంతియుతంగా, క్రమశిక్షణతో యాత్రను పూర్తి చేయాలని ఆకాంక్షించారు. మొత్తంగా బ్రాహ్మణపల్లి హనుమాన్ టెంపుల్లో నిర్వహించిన ఈ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ భక్తుల మనసులను అలరించింది.

## గోలనుకొండ లో యూరియా యాప్పై అవగాహన సమావేశం

ఆలేరు డిసెంబర్ 19 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలోని గోలనుకొండ రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు యూరియా యాప్పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఫర్టిలైజర్ యాప్ను రూపొందించిందని తెలిపారు. ఈ యాప్ డిసెంబర్ 22వ తేదీ నుంచి అందుబాటులోకి రానుండగా,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని వెల్లడించారు. రైతులు,డీలర్లు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ షాకేరా,ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.



# లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డిని సన్మానించిన కూరెళ్ళ మాజీ సర్పంచ్ ఉప్పలయ్య

ఆత్మకూర్(ఎం)డిసెంబర్ 19(నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన ఎర్ర సోమిరెడ్డిని ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మరియు కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భాషబోయిన ఉప్పలయ్య మాట్లాడుతూ లింగరాజుపల్లి గ్రామాన్ని అభివ ృద్ధి వైపు నడిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎర్ర నరేందర్ రెడ్డి ఎర్ర నవీన్ రెడ్డి బోయిని మత్స్యగిరి నరేందర్ రెడ్డి మెట్టు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వాచ్యతాండ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా రాజు నాయక్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్19,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థల నారాయణపురం స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వాంకుడోతు రాజు నాయక్ వాచ్యతండ ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయడు.2012 నుండి పార్టీలో క్రియాశీలంగా పార్టీ కోసం పనిచేస్తున్న రాజు నాయక్ 2019 లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అడుగుజాడల్లో అనేకమైన ఎలక్షన్ వచ్చిన,ఇతర పార్టీల నుండి వత్తిళ్లను తట్టుకొని ఎటువంటి పదవులు ఆశించకుండా నేటి వరకు పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు శ్రామిస్తూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అనుచరునిగా,నమ్మకాన్తుడుగా పేరూపొందారు.అనేక మంది పార్టీని విడి పోయినప్పటికి రాజు నాయక్ మాత్రం గీత దాటలేదు.2025 గ్రామపంచాయతీ ఎన్నికల్లో వాచ్యతాండ గ్రామస్థులందరు ఏకగ్రీవంగా రాజు నాయక్ ను ఉపసర్పంచ్ గా ఎన్నుకోవడం సంతోషంగా భావిస్తున్నారు.ఈ సందరరేగా వాచ్యతాండ గ్రామస్థులకు అన్న తమ్ముళ్లకు,అక్క చెల్లమ్మలకు,న సోదరి సోదరమానులకు,తన నపైన విశ్వాసంతో ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నందున ఆయన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ప్రతి ఒక్కరికి హ ృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలయ్యకి తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**- ఆపదలో ఉన్నవారికి తరుణ్ ఫౌండేషన్ అండగా**

ఆత్మకూర్(ఎం)డిసెంబర్ 19(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన బొలుగుల బాలయ్య అనారోగ్యం తో ఉన్నాడు చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు వారిని పరామర్శించి తరుణ్ ఫౌండేషన్ అధినేత గుర్రం నరసింహులు సహకారంతో 5000 రూపాయలు తాజా మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా పాక్స్ డైరెక్టర్ తండ నర్సింహా గౌడ్ చేతుల మీదుగా వారికీ ఇవ్వడం జరిగింది.



# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ఆపాలి : ఎంఏ ఇక్బాల్

ఆలేరు డిసెంబర్ 19 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2025 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ చట్ట సవరణ కాపీలను దగ్ధం చేశారు.ఈ సందరరేగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు అనేక కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.2005లో కమ్యూనిస్టు పార్టీల పోరాటాల ఫలితంగా “పనైనా చూపండి %--% కూడు అయినా పెట్టండి” అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల వల్ల మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ పథకం ద్వారా వలస వెళ్లాల్సిన కార్మికులు తమ స్వస్థలాల్లోనే ఉపాధి పొందే అవకాశం కలిగిందన్నారు.చట్టం ప్రకారం సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, బీజేపీ ప్రభుత్వం 50 నుంచి 60 రోజులకే పరిమితం చేసిందని విమర్శించారు.పాత చట్టంలో యంత్రాల వినియోగం 10 శాతానికి మించకూడదని ఉండగా,దాన్ని 60 శాతానికి పెంచడం పేదల నోట్లోని ముద్ద లాక్కోవడమేనని అన్నారు.యంత్రాల ద్వారా పనులు చేయిస్తే పేదలకు ఉపాధి ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు?అలాగే పాత చట్టంలో ఉపాధి హామీ ఖర్చుల్లో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్రం భరించాల్సి ఉండగా,నూతన సవరణలో రాష్ట్ర వాటాను 40 శాతానికి పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ఈ చట్ట సవరణను అమలు చేసిందని ఆరోపించారు.ఈ సవరణపై పార్లమెంటరీ స్థాయి కమిటీ ఏర్పాటు చేసి చర్చించాలని ప్రతిపక్షాలు కోరినా,నియంత ృత్వ పద్ధతిలో చట్టాన్ని ఆమోదింపజేశారని అన్నారు.మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఈ పథకాన్ని దెబ్బతీస్తే,ఉపాధి హామీ ద్వారా లబ్ధి పొందిన కోట్లాది కుటుంబాలు రానున్న రోజుల్లో బీజేపీ పాలకులకు తగిన బుద్ధి చెబుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్,మోరిగాడి చంద్రశేఖర్,వడ్డేమాన్ బాలరాజు,సూదగాని సత్యరాజయ్య,తాళ్లపల్లి గణేష్,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,యాసారపు ప్రసాద్,బొమ్మకంటి లక్ష్మీనారాయణ,కారే రాజు, బర్ల సిద్ధులు,ఎండి.ఖలీల్,ఎండి.అఖిల్,ఘనగాని రాజు,మోరిగాడి అంజయ్య,మొరిగాడి అశోక్,మద్య బోయిన ఉప్పలయ్య,సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)సమాజానికి కంటిగా, చెవిగా, స్వరంగా నిలిచే జర్నలిస్టులు నేడు తీవ్ర అసురక్షిత పరిస్థితుల్లో పనిచేస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామక ృషా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ%%% వార్త రాస్తే బెదిరింపులు, నిజం చెబితే కేసులు, ప్రశ్నిస్తే దాడులు ఎదుర్కొంటూ జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. చాలామందికి స్థిరమైన జీతాలు,ఆరోగ్య బీమా, ప్రమాద బీమా లేకుండా జీవనం సాగుతోందని పేర్కొన్నారు.కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించినప్పటికీ, అనేక జర్నలిస్టు కుటుంబాలు నేటికీ న్యాయం కోసం ఎదురుచూస్తున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే జర్నలిస్టు సంక్షేమ నిధులను బలోపేతం చేయాలని, ఆరోగ్య, ప్రమాద బీమాను తప్పనిసరిగా అమలు చేయాలని, వ ృత్తి నిర్వహణలో పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు బలహీనపడితే ప్రజాస్వామ్యమే బలహీనపడుతుందని, అందుకే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సమాజ భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు.



# గోలనుకొండలో యూరియా యాప్‌పై అవగాహన సమావేశం

ఆలేరు డిసెంబర్ 19 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలోని గోలనుకొండ రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు యూరియా యాప్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఫర్టిలైజర్ యాప్‌ను రూపొందించిందని తెలిపారు.ఈ యాప్ డిసెంబర్ 22వ తేదీ నుంచి అందుబాటులోకి రానుండగా,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని వెల్లడించారు. రైతులు,డీలర్లు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ షాకేరా,ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 20,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి, నిత్య అన్నదాన సేవా ట్రస్ట్,అన్నపూరే శ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి దంపతులు.అనంతరం శంకరానంద స్వామి,ఆశీస్సులు తీసుకొని వారిని శాలువాతో సత్కరించారు ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి దంపతులు.అనంతరం శంకరానంద స్వామి, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి,లను శాలువా కప్పి సత్కరించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మీ ఆశీస్సులతో గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడుపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు 13వ, వార్డు సభ్యులు మందుగుల బాలక ృష ,మారగోని శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,బానోతు కిరణ్ నాయక్,గణేష్ నాయక్,తదితరులు,పాల్గొన్నారు





# నారాయణపురం గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి లకు ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్20,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ,పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి స్థానిక ఎన్నికలలో భారీ విజయాన్ని సాధించారు.ఈ సందరరేగా ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి లను సన్మానించారు 6వ వార్డ్ మెంబర్ చిలువేరు రమాదేవి,శంకర్ దంపతులు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాబోయే 5 ఐదు సంవత్సరాలు ఆదర్శవంతమైన పాలన అందించాలని నారాయణపురం గ్రామ పంచాయతీని ఒక ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చిలువేరు పోశయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు బిక్షమయ్య,బొడ్డు పెల్లి లోకనాథం,చిలువేరు వెంకటేష్,చిలువేరు హరిప్రసాద్,చిలువేరు విగ్నేష్,తదితరులు,పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో బసవన్న గడ్డలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి నిర్వాహకులకు మరియు పిల్లల తల్లిదండ్రులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ వాయు కాలుష్యం వలన, పలు రకాలైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి అని అలాగే ఉష్ో గ్రతలు తగ్గడం వలన వాతావరణంలో వచ్చే మార్పుల వలన చిన్న పిల్లలు మరియు వ ృద్ధులు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని,కావున ప్రతి ఒక్కరు కూడా తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి సుధారాణి మాట్లాడుతూ అంగన్వాడీల నిర్వహణల గురించి మరియు వాతావరణానికి అనుగుణంగా పిల్లల రక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తెలియజేశారు.డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ తల్లిదండ్రులు శీతాకాలంలో పిల్లల విషయంలో పాటించవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ క ృష య్య,డాక్టర్ మతిన్ మరియు అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.




# వినియోగదారుల హక్కులు- కల్తీలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**- వినియోగదారుల కమిషన్ మీడియేటర్ సభ్యుడు డి.గోపాల్ నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందరరేగా శుక్రవారం షాద్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులు కల్తీలు పై విద్యార్థుల అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వినియోగదారుల కమిషన్ మీడియేటర్ సభ్యుడు డి.గోపాల్ నారాయణ హాజరై కల్తీలపై ఉపన్యసిస్తూ పాలకల్తీపై ప్రాక్టికల్ డెమోను చూపించి పిల్లలను అవగాహన చేయడం జరిగింది. అలాగే కన్జ్యూమర్ ఎనోర్స్మెంట్ షాద్నగర్ శాఖ తరపున అడ్వకేట్ రవీందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు అధిక ధరలతో నష్టం జరిగితే 1915కు కంప్లైంట్ చేసి బిల్లును తక్కువ చేసుకోవాలని పిల్లలకి తెలియజేశారు. అలాగే షాద్నగర్ కన్స్యూమర్ సొసైటీ ట్రెజరర్ ప్రవీణ్ యాక్ట్ 2019 కన్జ్యూమర్ హక్కులు %--% బాధ్యతలు పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్ హెచ్.ఎం రాజశేఖర్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ షాప్ కి వెళ్ళినప్పుడు తూనికలు,కొలతలు విషయంలో జాగ్రత్తలు పడాలని, ఎమ్మార్పీ, గడువు తేది చూసి కొనాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ సత్యనారాయణ రెడ్డి, వారి కుమార్తె, స్టూడెంట్స్, ఇతరులు పాల్గొన్నారు.అలాగే బకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం 150 సంవత్సరాల పూర్తి అయిన సందరరేగా సామూహికంగా 400 మంది విద్యార్థులతో పాడించడ%శీ% జరిగినది. ఈ వారోత్సవాలు సందరరేగా ప్రతి స్కూలు,కాలేజీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కన్స్యూమర్ బాధ్యత అని గోపాల్ నారాయణ తెలియజేశారు.సహకరించిన టీచర్స్, విద్యార్థులు, పరిసర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.



# పైసా పైలంతో మోసాలకు బ్రేక్






**- ఆటో డ్రైవర్లలో సైబర్ చైతన్యం**
**- సైబర్ ఎస్సై రవిప్రకాష్**
**- మూడవ వారం ఫ్రాడ్ కా పుల్ స్టాప్ కార్యక్రమంలో సైబర్ భద్రతకు పెద్ద అడుగు**
**- సైబర్ పోస్టర్లతో ప్రజలకు ప్రత్యక్ష అవగాహన**
**- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్ ఆదేశాలతో అవగాహన కార్యక్రమం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19 (నిజం చెపుతాం)ఫ్రాడ్ కా పుల్ స్టాప్ కార్యక్రమాల్లో భాగంగా మూడవ వారం "పైసా పైలం" అనే ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునీత రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు సెక్యూరిటీ ఎస్సై, రవి ప్రకాష్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ ఎస్సై మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, యూపీఐ ఫ్రాడ్‌లు, ఓటీపీ మోసాలు, నకిలీ కాల్స్, లింకుల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులపై స్పందించవద్దని, ఎవరికి అయినా ఓటీపీ లేదా బ్యాంకు వివరాలు తెలియజేయడం వల్ల ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్పష్టంగా వివరించారు."సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజలు లక్ష్యంగా మారుతున్నారు.ప్రతి రూపాయి కష్టం సంపాదన. తెలియని కాల్స్,లింకులు, ఓటీపీలు మీ ఆర్థిక భద్రతకు ప్రమాదకరం. పోలీసుశాఖ ప్రజల రక్షణకు ఎప్పుడూ ముందుంటుంది. 'పైసా పైలం' ద్వారా ప్రతి ఒక్కరిలో సైబర్ చైతన్యం పెరగాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లు మాత్రమే కాకుండా, వారి ద్వారా ప్రయాణించే ప్రజల్లో కూడా సైబర్ భద్రతపై అవగాహన పెరుగుతుందని ఎస్సై అన్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా (తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో) నుంచి అందిన సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేసి ఆటోలపై అతికించి, ప్రయాణికులు మరియు సామాన్య ప్రజల్లో సైతం సైబర్ మోసాలపై అవగాహన పెంపొందించే విధంగా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై,సురేందర్,పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు ఉన్నారు

# సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన

కాకినాడ, డిసెంబర్ 19 (నిజం ప్రతినిధి):కాకినాడ నగరంలోని కల్పనా సెంటర్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు, పాదచారులకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్ మరియు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్ డ్రైవింగ్, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడటం నిషేధమని తెలిపారు. అలాగే వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ప్రభుత్వం జారీ చేసిన అధికారిక నంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలి అని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, ఆన్‌లైన్ జాబ్స్ మోసాలు, డిజిటల్ అరెస్టులు వంటి అంశాలపై ప్రజలను




అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 112/100, సైబర్ మోసాల ఫిర్యాదులకు 1930, అటవీ మరియు వన్యప్రాణి సంబంధిత సమాచారం కోసం 1972 నంబర్ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్%--%1 ఇన్‌స్పెక్టర్ ఎన్ రమేష్, ఎస్సై ఎల్ భీష్మ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్



కాకినాడ డిసెంబర్ 19 (నిజం ప్రతినిధి):ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు.శుక్రవారం నిర్వహించిన 35వ వారం ప్రజా దర్బార్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. ప్రధానంగా ఇల్లు పట్టాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ ృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పెన్షన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సీఎంఆర్ఎఫ్, చంద్రన్న బీమా వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు ఈ సందర్భంగా మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది స్వీకరించి సంబంధిత శాఖలకు పంపిస్తూ, పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇల్లు పట్టాల సమస్యను త్వరలోనే పరిష్కరించే దిశగా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ వారం మొత్తం 30 అర్జీలు అందగా, అందులో 10 అర్జీలపై తక్షణమే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు న్యూటన్ ఆనంద్ మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. ఈ ఏడాది కాలంలో అనేక ప్రజా సమస్యలు అధికారుల సహకారంతో పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు0ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, జున్నూరు బాబ్జి, సిరియాల కొండబాబు, కామాడి దశరథ్, బొబ్బిలి గోవిందు, బంగారు రాజు, డీఆర్‌యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్, ఐటీడీపీ పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలకి ఫైర్ సర్టిఫికెట్ విషయంలో వెసుబాటు కలుగజేయడం అభినందనీయం -జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 19..,నిజం చెపుతాం న్యూస్...రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలు అగ్నిమాపక అధికారుల నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం అభినందనీయమని ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన రామచంద్రపురం లో మాట్లాడుతూ.... గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ని కలిసి ఈ విషయం ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అప్పుడు మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించడం,అనంతరం ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించడంపై ప్రభుత్వానికి ధన్యవాదాలు



తెలియజేస్తున్నట్లు జి వి.రావు పేర్కొన్నారు. ప్రభుత్వం కలుగజేసిన వెసులుబాటు వల్ల రాష్ట్రంలో సుమారు 52 వేల ప్రైవేటు విద్యాసంస్థలకు ఊరట లభించిందని రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రావు పేర్కొన్నారు.

# కోటి నిధులతో చేపల మార్కెట్ షెడ్డు ప్రారంభం





కాకినాడ, డిసెంబర్ 19 (నిజం ప్రతినిధి): జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాళ్ళరేవు మండలం జి వేమవరం గ్రామపంచాయతీ పరిధిలోని మట్లపాలెం వద్ద రూ. కోటి నిధులతో నిర్మించిన చేపల మార్కెట్ షెడ్డు (ఫిష్ ల్యాండింగ్ సెంటర్) ను శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బారాజు, మాజీమంత్రి కల రామచంద్రరావు ఇతర ప్రజాప్రతినిధులు కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి వంటి పండుగలు జరుపుకోనున్న శుభ తరుణంలో 14 గ్రామాల ప్రజలు ఉపయోగపడే మంచి పనిని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాళ్ళరేవు మండలం, మట్లపాలెం నందు ఫిష్ లాండింగ్ సెంటర్ నిర్మాణం కొరకు 2018లో రాష్ట్రీయ క ృషి వికాస్ యోజన పథకం కింద మత్స్య శాఖ ద్వారా కోటి రూపాయలు మంజూరు చేసినప్పటికీ వివిధ కారణాలతో ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బారాజు ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభించి నిర్మాణ పనులు పూర్తి చేసుకుని మత్స్యకారులు అవసరాలకు అనుగుణంగా రెండు విశాలమైన ఆక్షన్ హాల్, చాపలు అమ్మకం హాలులను అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామం అని అన్నారు. మత్స్య ఉత్పత్తులను సుబ్రమణ్య వాతావరణంలో అమరం ద్వారా సరైన గిట్టుబాటు ధర పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10 నుంచి 15 టన్నుల వరకు వ్యాపారం జరిగే ఈ చేపల మార్కెట్ షెడ్డు చుట్టుపక్కల లెవెలింగ్, రోడ్డు, కాంపౌండ్ వాల్ ఇతర పనులు చేపట్టాల్సి ఉందన్నారు. కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలను పీఎంఎంఎస్వై పథకం కింద ఏర్పాటు చేయుటకు ఫిషరీస్ డిపార్ట్మెంట్ తో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. అనంతరం పటవల గ్రామం నుంచి శాంతమూల గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.1.73 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బారాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తాళ్లరేవు ఎంపీపీ రాయుడు సునీత, జీ.వేమవరం సర్పంచ్ పుణ్యాత్ములు సూరిబాబు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఏవీఎస్. శ్రీనివాసు, ఇరిగేషన్ ఈఈ ఎంవీవీ.కిషోర్, తాళ్ళరేవు తహసీల్దార్ పి.త్రినాధరావు, తాళ్ళరేవు మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎం.లావణ్య, మత్స్యశాఖ అభివ ృద్ధి అధికారి వి. అనురాధ దేవి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి సరఫరా ప్రాంగణంలో విగ్రహాల ఏర్పాటు ప్రమాదం

**- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బీజేపీ నేతలు**

కాకినాడ, డిసెంబర్ 19 (నిజం ప్రతినిధి):కాకినాడ నగర పాలక సంస్థ త్రాగునీరు సరఫరా ప్రాంగణంలో నిర్మాణాలు తొలగించి మాజీ ప్రధాని దివంగత వాజపేయి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేయడం సమంజసంగా లేదని సిపిఎం కాకినాడ నగర కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు శుక్రవారం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని తెలిపారు. కాకినాడలో పార్కు, సామాజిక స్థలాల్లోను, బోటు క్లబ్ బయట విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు. అయితే కాకినాడ నగర పాలక సంస్థ తాగునీటి సరఫరా విభాగం చాలా కీలకమైన ప్రాంతం అని ఎవరైనా ఎప్పుడైనా ఆ ప్రాంగణంలో సంచరించే అవకాశం కుదరదన్నారు. గతంలో మూడు లైట్ల సెంటర్లో ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని, ఉన్న బస్ స్టాప్నే తొలగించారన్నారు.నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ నిబంధనలు అమలు చేయించాలన్నారు. నగర



పాలక సంస్థ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా కాకినాడ పేరుకు వన్నె తెచ్చే విధంగా నిర యాలు చేయాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ సమావేశంలో పలివెల వీరబాబుతో పాటు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం హరనాథ్, జి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుకు సిపిఎం నిరసన

కాకినాడ,డిసెంబర్ 19 (నిజం ప్రతినిధి):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తూ నూతన చట్టాన్ని ఆమోదించడాన్ని సిపిఎం నిరసించినది. ఈ నూతన చట్టాన్ని వ్యతిరేకిస్తూ 2005 చట్టంను పునరుద్ధరణ చేసి పథకానికి గాంధీ పేరు కొనసాగించాలని, చట్టాన్ని మరింత ప్రజానుకూలంగా బలపరచి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఇంద్రపాలెం ఎన్టీర్ పార్కులో గాంధీ విగ్రహం వద్ద సిపిఎం కాకినాడ రూరల్ మండలం కమిటి కార్యక్రమం నిర్వహించినది. ముందుగా మహాత్ముడు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా లక్షలాది మంది శ్రామికులకు ఉపాధి కల్పిస్తూ పరోక్షంగా దేశ అభివ ృద్ధికి ఇంతవరకు ఎంతో దోహదపడిందనీ, 2005లో వామపక్షాలు సహకారంతో యూపీఏ ప్రభుత్వం తెచ్చిన చట్టానికి ప్రపంచ వ్యాప్తంగా మన్ననలను లభించాయని, ఐక్య సమితి సైతం ఈ పథకం ఉద్దేశాన్ని కొనియాడిందని తెలిపారు. బడా బాబులు సేవలో తరిస్తున్న కేంద్ర పాలకులు ప్రజలపై కక్ష పెంచుకుంటూనే ప్రజల మనసు నుండి మహాత్మా గాంధీ, నెహ్రూలను తొలగించాలని శత విధాల ప్రయత్నిస్తున్నారన్నారు. అందులో భాగమే ఉపాధి హామీ పథకంలోని మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ కూలీలకు పని చెప్పడం మా పని కాదంటూ మొత్తం పథకాన్ని రద్దు చేసేందుకు పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించుకున్న మోడీ ప్రభుత్వం పేద కూలీల పొట్టకొట్టిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామక ృషా రావు, చిట్టూరి విజయకుమార్, తొట్టిపూడి రాజా ప్రసంగించగా.. వాసంశెట్టి చంద్రరావు, నాగదేవి గాంధీకి పూలమాల చేశారు. చింతపల్లి రమణ, మధు కిరణ్, సూర్యం, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




# సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్య సన్మానం

**- గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి**
**- ఐటీ, ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ**

కోదాడ రూరల్, డిసెంబర్ 19(నిజంచెపుతాం)గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బల్లురు స్నేహ దుర్గయ్య లు అభినందనీయములు అని ఐటి ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామక ృష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో గణపవరం గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్లూరి స్నేహ దుర్గయ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులను మేధావులను పెద్దల సహకారంతో సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడంలో ముందుండాలని అన్నారు. గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రెడ్డి, పొశం క ృష య్య, శాంకురి గురవయ్య, వరహాల్ రెడ్డి, కసాని శ్రీను, దనమూర్తి, పొశం శ్రీను, మూసిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వివాదాల్లో న్యాయవ్యవస్థ, విమర్శలపై అసహనం



మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ స్వామినాథన్‌ను అభిశంసించాలని 'ఇండియా' వేదికకు చెందిన 107 మంది పార్లమెంటు సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. మదురై సమీపంలోని తిరుప్పరన్‌కుండ్రన్ కొండపై కార్తీకదీపం వెలిగించడానికి సంబంధించి ఆయన ఉత్తర్వులు సుప్రీంకోర్టులో తమిళనాడు ప్రభుత్వం సవాలు చేసిన తరుణంలోనే ఈ అభిశంసన నోటీసు ఇవ్వవలసి వచ్చింది. మదురై హైకోర్టు జడ్జిపై ఎంపీలు నోటీసు ఇవ్వడాన్ని ఎ.పి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా ఆక్షేపిస్తూ ప్రకటన చేశారు. మాజీ సిజెఐ గవారు%ఔ%విష్ణుమూర్తిపై వ్యాఖ్యలు చేస్తే సమర్థించిన వారు ఇప్పుడు ఇలా నోటీసు ఇవ్వడం కుహనా లౌకికవాదమని ఆయన తీవ్ర భాషలో దాడి చేశారు. ఆ విషయంలో మాజీ సిజెఐ గవారుపైన సుప్రీంకోర్టు ఆవరణలోనే చెప్పు విసరడానికి ఒక న్యాయవాది తీవ్ర ప్రయత్నం చేస్తే ఆయన ఆవేదనను అర్థం చేసుకోవచ్చని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం గుర్తుండే వుంటుంది. మరోవైపున ప్రస్తుత సిజెఐ సూర్యకాంత్ ఒక పిటిషన్ విచారణ సందర్భంగా రోహింగ్యాలను ఉద్దేశించి వేసిన ప్రశ్నలు, చేసిన వ్యాఖ్యలు అమానవీయంగా వున్నాయని హైకోర్టు మాజీ సిజె లు, జడ్జిలు, సీనియర్ న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు బహిరంగ లేఖ రాశారు. ఇందుకు వ్యతిరేకంగా ఆయనను బలపరుస్తూ 200 మంది మాజీ న్యాయమూర్తులు మరో లేఖ విడుదల చేశారు. ఇక సిజెఐ సూర్యకాంత్ ఇలాంటి వాటిని తాను ఖాతరు చేయబోనని విచారణ సందర్భంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. కోర్టు లోపలేగాక వెలుపల నుంచి వచ్చే ఇలాంటి వాటిపై ఎలా స్పందించాలో తనకు తెలుసునని ఆయన హెచ్చరించారు. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థిగా నిలబడిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శనరెడ్డి ఇచ్చిన సాల్వాజుడుం తీర్పు మావోయిజానికి ప్రోద్బలం కలిగించిందని హోం మంత్రి అమిత్‌షా దాడి చేయడాన్ని విమర్శించిన వారికీ ఉద్దేశాలు ఆపాదిస్తూ ఇలాగే మరికొందరు ఎదురుదాడి చేశారు. జస్టిస్ సుదర్శనరెడ్డి రాజకీయాలలోకి వచ్చిన తర్వాత వారు సమర్థించడం ద్వంద్వనీతి కాదా అని సవాలు చేశారు. సుప్రీం జడ్జిగా ఆయన ఇచ్చిన తీర్పు న్యాయపరమైనది కాగా రాజ్యాంగ పదవికి పోటీ ఆయన ప్రాథమిక హక్కు. ఈ రెండిటినీ కలగాపులగం చేయడం అర్థరహితమే. అక్కడ అమిత్ షా చేసిందీ ఇప్పుడు పవన్ కల్యాణ్ చేసిందీ అదే. రాజ్యాంగ పరిధిలో ఎవరిపైనైనా విమర్శ చేయవచ్చు. ఇప్పుడు సిజెఐ సూర్యకాంత్‌పైన, జస్టిస్ స్వామినాథన్ పైన వచ్చిన విమర్శలు న్యాయపరిధిలో తప్ప రాజకీయం కాదు. ఉన్నత న్యాయవ్యవస్థలో పెరిగిపోతున్న ఆందోళనకర పరిణామాలను ఎలా చూడాలన్నది నిజానికి పెద్ద సమస్య. మూడు వ్యవస్థలుగా న్యాయ, కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల మధ్య రాజ్యాంగం చేసిన విభజనకు లోబడి చూడవలసి వుంటుంది. న్యాయం లేదా చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంది గానీ వ్యవస్థ చట్టాలనుబట్టి నడవదని ఎప్పుడో కారల్ మార్క్స్ చేసిన వ్యాఖ్య ఇలాంటి సందర్భాల్లో గుర్తుకు వస్తుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో శ్రామికులు, ప్రజల సంపదలు, కార్పొరేట్ ఆధిపత్యాల వంటి అంశాలపై ఒక తరహా తీర్పులు రావడం చూస్తూనే వున్నాం. ఇక రాజకీయ పాలనా వ్యవహారాల్లో సనాతన ధర్మం, హిందూత్వ మత రాజకీయాలు ప్రబలిపోతున్న వేళ ఆ ప్రభావం పెరిగిపోతుందనడానికి చాలా తీర్పులు, ధోరణులు సంకేతాలవుతున్నాయి. మాజీ సిజెఐ చంద్రచూడ్ గుజరాత్‌లో ఒక ప్రాచీన ఆలయానికి వెళ్లి ఆలయ ధర్మధ్వజంలో తనకు రాజ్యాంగ ధర్మం కనిపిస్తున్నదని వ్యాఖ్యానించినపుడూ ఇలాంటి చర్చే మొదలైంది. దేవుణ్ని తలచుకుని తాను అయోధ్య తీర్పు రాశానని ఆయన మరో సందర్భంలో సెలవిచ్చారు. తీర్పులు రాజ్యాంగాన్ని బట్టి ఇవ్వాలిగానీ దేవుణ్ని తలుచుకుని ఇవ్వడమేమిటనే ప్రశ్నలు వచ్చాయి. ఇంటి దగ్గర వినాయక చవితి పూజకు ప్రధాని మోడీని ఆహ్వానించి మరో వివాదం మూట కట్టుకున్నారు. ఇప్పుడు వివాదాస్పదంగా మారిన జస్టిస్ స్వామినాథన్ గతంలోనే ఒక విచారణ సందర్భంగా వేదాలను ప్రశంసిస్తూ కులాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేశారు. హర్యానాలో ఆరెస్సెస్ నిర్వహించిన ఒక ఈవెంట్‌కు హాజరైన జస్టిస్ స్వామినాథన్ ఈ రాజ్యాంగం 1935 బ్రిటిష్ ఇండియా చట్టం కాపీ తప్ప మరేమీ కాదని తీసిపారేశారు. దాన్ని రూపొందించిన నాటితో పోలిస్తే దేశంలో జనాభా పొందిక మారిపోయిందని ఇప్పుడు మనం భారతీయ సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు చేయాలని సూక్తులు చెప్పారు. ఒక కేసులో న్యాయవాదిని కించపరచేలా మాట్లాడారు. లాయర్‌గా వున్నప్పుడు ఒక శాస్త్రిగారిని రోడ్డు ప్రమాదం కేసు నుంచి కాపాడానని కూడా గొప్పలు చెప్పుకున్నారు. అదే మద్రాసు హైకోర్టులో పని చేసి, 'జై భీమ్' వంటి చిత్రానికి స్ఫూర్తినిచ్చిన జస్టిస్ కె.చంద్రు దీనిపై విమర్శిస్తూ 'జస్టిస్ స్వామినాథన్ ఆరెస్సెస్ ప్రచార కార్యదర్శిలా కనిపిస్తున్నార'ని వ్యాసమే రాశారు. తాజాగా ఇప్పుడు మదురై సమీపంలో కోర్టుకు వచ్చిన తిరుప్పరన్‌కుండ్రన్ కొండ కేసులో కూడా ఆయన వైఖరి దాన్ని ధృవీకరించింది. మదురై సమీపంలోని తిరుప్పరన్‌కుండ్రన్ కొండ మీద సుబ్రహ్మణ్యస్వామి (మురుగన్) గుడితో సహా కొన్ని ఆలయాలు, ఒక మసీదు వున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో చాలా చోట్ల వున్నట్టు ఈ కొండలపైన బౌద్ధ జైన మతాల కేంద్రాలు కూడా వున్నాయి. అందువల్లనే అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు, వివాదాలు రాకుండా పాలనా యంత్రాంగం ఇంతకాలం అనేక జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నది. తమిళనాడులో ద్రవిడ ఉద్యమం నేపథ్యంలో పరిస్థితి అదుపు తప్పలేదు. అయితే ఇటీవల బిజెపి దేశంలో పెరిగినకొద్దీ ఎక్కడికక్కడ ఏవో వివాదాస్పద అంశాలు రగిలించడం రివాజుగా మారిన పరిస్థితే ఇక్కడా తలెత్తింది. పవన్ కల్యాణ్ కూడా సందర్శనలకు ఫళని వెళ్లారు. కొండ మీద కార్తీక దీపం వెలిగిస్తామని హిందూత్వ సంస్థలు వివాదం పెంచుతున్నాయి. గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు తగు ఆదేశాలిస్తూ ప్రశాంతతను కాపాడాయి. అంతేగాక ఆ దీపం వెలిగించడానికి ఎన్నుకున్న స్తంభం ఆలయానికి సంబంధించిందా లేక బ్రిటిష్‌వారు పెట్టిన దీపస్తంభమా అనేది కూడా తేలలేదు. కానీ హైకోర్టు మదురై ధర్మాసనంలో వున్న జస్టిస్ స్వామినాథన్ తీర్పులో కొద్దిమంది వెళ్లాలని పరిమితితో కార్తీకదీపం వెలిగించుకోవచ్చని అనుమతించారు. కానీ వారు పెద్ద సంఖ్యలో వెళ్లడంతో వివాదం అవుతుందని అధికార యంత్రాంగం అనుమతించలేదు. తమ ఉత్తర్వు ఉల్లంఘించారని జస్టిస్ స్వామినాథన్ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేశారు. ఈ పరిస్థితిలో దాన్ని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. వేగంగా విచారణ చేసి తగు ఉత్తర్వులివ్వాలని కోరింది. అయితే సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అనుసరిస్తున్న నిబంధనల ప్రకారం మౌఖిక ప్రస్తావనకు అనుమతి ఇవ్వకపోవడంతో విచారణ మొదలవలేదు. ఈ లోగా అమిత్‌షా తో సహా బిజెపి సంఘ్‌పరివార్ నేతలు ఈ ఆలయం విషయంలో వివాదం పెంచే వ్యాఖ్యలు కొనసాగిస్తూనే వున్నారు. ఈ కుటిల ప్రయత్నాలను తమిళనాడులోని వామపక్షాలు సంయుక్త ప్రకటనలో ఖండించాయి.

# ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి చర్యలుతీసుకోవాలని బిజెపి నేతల వినతి..

శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నేతలు మియాపూర్ ట్రాఫిక్ సి ఐ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేశారు. బొల్లారం, బాచుపల్లి వైపు నుండి మియాపూర్ వైపు నుండి వచ్చి కూకట్ పల్లి వైపు వెళ్ళే వాహనాలను కచ్చితంగా ఎడమ వైపు నుండి వెళ్లే విధంగా మళ్లించాలని, దీనివల్ల ప్రజలు ట్రాఫిక్ సమస్య నుండి కొంత ఉపశమనం కలుగుతుందని దీనికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.రోడ్డు మీదకు వచ్చిన సైన్ బోర్డులను, వ్యాపార సముదాయాల ముందున్న ఫూట్ పాత్ ఆక్రమణలు కూడా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు, గుండె గణేష్ ముదిరాజ్, రవి గౌడ్, ప్రభాకర్ , అభిరామ్ లు పాల్గొన్నారు.



# 21 న లయన్స్ క్లబ్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్-లైన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్

సోమాజిగూడ, డిసెంబర్ 19(నిజం చెప్తాం): 21 వ తేదీ ఆదివారం ఉదయం ఎస్సార్ నగర్ బాపునగర్ బస్తీలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని లైన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్ తెలియజేసారు. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభయ బంజారా డిస్ట్రిక్ట్ 320%ూ% ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ క్యాంప్ నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్,ఆర్థోపెటిక్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, డెంటల్, కండ్ల పరీక్షలు చేస్తారని డాక్టర్స్ అందుబాటులో ఉంటారని సమాజసేవలో ఉన్నంత సంతోషం ఎందులో ఉండదని ఎన్నో ట్రస్టులు సమాజ సేవలో పాల్గొంటున్నాయని వాళ్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ హాజరవుతారన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఔట్ డోర్ ఓపెన్ జిమ్ పనులను పరిశీలన..

**- రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల పర్ల్ విలేజ్ లో నూతనంగా చేపట్టబోయే ఔట్ డోర్ ఓపెన్ జిమ్ పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం కాలనీ అసోసియేషన్ వారు బీటీ రోడ్డు గుంతలమయం అవ్వడంతో ఇబ్బందులకు గురవుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తగిన చర్యలు చేపట్టమని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని, కాలనీలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తెలుపమని అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్ల్ విలేజ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనురాధ, సింహచలం సత్యనారాయణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగం పోయింది.. పొదుపు చేయలేకపోవడంతో ఇప్పుడు ఇబ్బంది




**- పొదుపు చేయలేకపోవడంతో కుటుంబాన్ని పోషించడంపై ఆందోళన**
**- సోషల్ మీడియాలో తన అనుభవాన్ని పంచుకోవడంతో పోస్ట్ వైరల్**
**- ఆర్థిక భద్రతే ముఖ్యమంటూ నెటిజన్ల నుంచి సలహాలు, సూచనలు**

"35 ఏళ్ల వయసులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోల్పోయాను. నా దగ్గర పొదుపు సొమ్ము ఏమీ లేదు, ఇద్దరు పిల్లలున్నారు, చాలా ఇబ్బంది పడుతున్నాను" అంటూ ఓ భారతీయ టెక్కీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆర్థిక ప్రణాళిక లేకపోతే ఎదురయ్యే భయానక వాస్తవాలను ఆయన అనుభవం కళ్లకు కడుతోంది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ, ఖర్చుల తగ్గింపు చర్యల్లో భాగంగా తనను ఉద్యోగం నుంచి తొలగించారని, ఇది తన పనితీరుకు సంబంధించినది కాదని ఆయన స్పష్టం చేశారు. "నాకు 35 ఏళ్లు. ఇటీవల నా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పోయింది. ఇలాంటి పోస్ట్ పెడతానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ అత్యంత భయానక విషయం ఏంటంటే.. నా దగ్గర ఎలాంటి పొదుపు సొమ్ము లేదు. నాకు ఓ కుటుంబం, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి స్కూల్ ఫీజులు చాలా ఎక్కువ. ఇంటి అద్దె, ఈఎంఐలు, నిత్యావసర ఖర్చులు ఆగవు కదా. కానీ జీతం మాత్రం ఆగిపోయింది" అని ఆయన తన ఆవేదనను పంచుకున్నారు. కొన్నేళ్లుగా సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్నా, వచ్చే ఏడాది నుంచి ఉద్యోగ భద్రత ఉంటుందనే అంచనాతో ఉన్నానని, కానీ అది తప్పని తేలిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జాబ్ మార్కెట్ చాలా కఠినంగా ఉందని, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం దొరకడం లేదని వాపోయారు. "కుటుంబం ముందు ధైర్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నా. రాబోయే నెలలు ఎలా గడపాలో తెలియక నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. 'అన్నీ సర్దుకుంటాయి' అని అందరూ చెబుతున్నారు, కానీ స్కూల్ ఫీజులు కట్టాల్సినప్పుడు ఆశావాదం బిల్లులు చెల్లించదు కదా" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో నెటిజన్లు ఆయన పరిస్థితి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ పలు సూచనలు ఇస్తున్నారు. "మీ పరిస్థితిని అర్థం చేసుకోగలం. మ్యూచువల్ ఫండ్స్ వంటి పెట్టుబడులను పరిశీలించండి" అని ఒకరు సలహా ఇవ్వగా, "ఆర్థిక భద్రతే అన్నింటికంటే ముఖ్యం. ఇకపై పొదుపు విషయంలో రాజీ పడొద్దు" అని మరొకరు కామెంట్ చేశారు. ఈ టెక్కీ అనుభవం, ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికీ పొదుపు ప్రాముఖ్యతను గుర్తుచేస్తోంది.

# తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిచిన లేడీ యూట్యూబర్

షార్ట్ ఫిల్మ్స్, సోషల్ మీడియా ద్వారా విశేషమైన అభిమానులను సంపాదించుకున్న ఒక యువతి, ఇప్పుడు ప్రజాప్రతినిధిగా తన నూతన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తెలంగాణలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండల రజిత అనే యూట్యూబర్ సర్పంచ్‌గా ఎన్నికై అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రంగయ్యపల్లి గ్రామ సర్పంచ్ పదవిని బీసీ మహిళకు రిజర్వ్ చేశారు. ఈ క్రమంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన రజిత, తన సమీప ప్రత్యర్థిపై 37 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. గతంలో ఆమె భర్త మహేశ్ ఇదే పదవికి పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు భార్య గెలుపుతో వారి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. షార్ట్ ఫిల్మ్స్ నటిగా గుర్తింపు పొందిన రజితకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు 3 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమెకున్న ఈ సోషల్ మీడియా ఫాలోయింగే ఎన్నికల్లో గెలుపునకు దోహదపడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కళారంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి విజయం సాధించిన ఆమెను పలువురు అభినందిస్తున్నారు.